## ప్రజా ఆశీర్వాద సభలో పాల్గొన్న ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే



సభలో ప్రసంగిస్తున్న శంభీపూర్ రాజు, అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే వివేకానంద

జీడిమెట్ల, అక్టోబర్ 31, ప్రభాతవార్త : గాజులరామారంలోని విన్ ప్యాలెస్‌లో 125 గాజులరామారం డివిజన్‌లో మంగళవారం ప్రజా ఆశీర్వాద సభ నిర్వహించారు. ఈ సభకు ప్రభుత్వవిప్, ఎమ్మెల్సీ, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఎన్నికల ఇంచార్జీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే కెపి వివేకానందలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ వ్యాప్తంగా సుమారు 6వేల కోట్లతో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామన్నారు. రాబోయే రోజుల్లో తప్పకుండా బిఆర్ఎస్ పార్టీని ఆదరిస్తారన్న నమ్మకం ఉందన్నారు. ముచ్చటగా మూడోసారి ముఖ్యమంత్రిగా కెసిఆర్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యేగా కెపి వివేకానంద భారీ మెజార్టీతో హ్యాట్రిక్ విజయం సాధించడం ఖాయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రావుల శేషగిరిరావు, డివిజన్ అధ్యక్షులు విజయరామ్‌రెడ్డి, సీనియర్ నాయకులు కస్తూరి బాలరాజు, రషీద్‌బేగ్, కమలాకర్, పర్వా శ్రీనివాస్‌యాదవ్, సీనియర్ నాయకులు, మహిళా నాయకురాళ్ళు కార్యకర్తలు, వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ధాడి లంబాడి కులానికి ప్రత్యేకంగా ప్యాకేజీని ప్రకటించాలి

**ధాడి లంబాడి హక్కుల సాధన సమితి డిమాండ్**

సైఫాబాద్, అక్టోబరు 31 ప్రభాతవార్త: ఎస్టీ జాబితాలోని లంబాడీల ఉప కులాలైన ధాడి. డాల్యా, సనార్, గోర్, భాగ్ కులాలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్యాకేజీని ప్రకటించాలని, ఇందుకు అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా అన్ని రాజకీయ పార్టీలు హామీలు ఇవ్వాలని లంబాడి హక్కుల సాధన సమితి డిమాండ్ చేసింది. లేని పక్షంలో 119 అసెంబ్లీ నియోజకవర్గంలో 50 మంది చొప్పున అన్ని చోట్ల నామినేషన్లు దాఖలు చేస్తామని సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు రుడావత్ రఘునాయక్ హెచ్చరించారు. మంగళవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తమ కులాలు విద్యా, ఉద్యోగ, ఆర్థిక, రాజకీయ రంగాలలో ఎంతో వెనుకబడి ఉన్నాయని, ఒక్క గజిటెడ్ అధికారిగాని, ఒక్క సర్పంచ్‌గాని లేరని ఆవేదన వ్యక్తం చేశారు. తమ డిమాండ్లపై గత రెండు సంవత్సరాలుగా రాష్ట్ర గిరిజన శాఖ మంత్రి, ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేసినా పట్టించుకోలేదని ఆరోపించారు. రాష్ట్ర వ్యాప్తంగా 5 నుంచి 6 లక్షల వరకు తమ జనాభా ఉందని న్యాయం చేయాలని, తాము ఎస్టీ జాబితాలో ఉన్నప్పటికి విద్యా, ఉద్యోగ, ఉపాధి, రాజకీయ అవకాశాలు లభించడం లేదన్నారు.

## 70 మంది అభ్యర్థులకు బి-ఫామ్‌లు అందజేసిన నవరంగ్ కాంగ్రెస్ పార్టీ



అభ్యర్థులకు బి-ఫామ్‌లు అందజేస్తున్న షేక్ జలీల్

సైఫాబాద్, అక్టోబరు 31 ప్రభాతవార్త: నవరంగ్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు షేక్ జలీల్ మంగళవారం బషీర్‌బాగ్ ప్రెస్ క్లబ్‌లో ఎన్నికల్లో పోటి చేసే 70 మంది అభ్యర్థుల పేర్లను ప్రకటించి, ఒక్కొక్కరికి బి-ఫామ్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన సందర్భంగా తెలంగాణ రాష్ట్రానికి 17 వేల కోట్ల మిగుల బడ్జెట్ లభించిందని, సిఎం కెసిఆర్ పదేళ్ళ పాలనలో నాలుగున్నర లక్షల కోట్లు అప్పులు చేసి రాష్ట్రాన్ని దివాళా తీయించారని ఆరోపించారు. తెలంగాణలోని ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టిల కోసం నవరంగ్ కాంగ్రెస్ పార్టీ అవతరించిందని, తెలంగాణ కోసం 1200 మంది అమరులైనారని, వారి కుటుంబాలకు ఆర్థిక సహాయం లభించలేదని, ఉద్యోగాలు కల్పించలేదని ఒక్క ఎమ్మెల్యే సీటు కూడా ఇవ్వలేదని, 100 కోట్లు ఇచ్చిన వారికి ఎమ్మెల్యే టిక్కెట్, 500 కోట్లు ఇచ్చిన వారికి ఎంపి సీటు ఇస్తున్నారని, ఇది రాజ్యాంగ విరుద్ధమని ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా ఆయన నవరంగ్ కాం గ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా షేక్ మొహమ్మద్ కలీమ్ ఉద్దీన్‌ని నియమించడం జరిగింది.

## బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే అభివృద్ధి : మంత్రి తలసాని



ఎన్‌బిటి నగర్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న మంత్రి తలసాని

బేగంపేట అక్టోబరు 31, ప్రభాతవార్త : తెలంగాణ నూతన రాష్ట్రం ఆవిర్భావం తరువాత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే అభివృద్ధి జరిగిందని, సనత్‌నగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. మంగళవారం బేగంపేట డివిజన్ పరిధిలోని ఎన్‌బిటీ నగర్, వడ్డెర బస్తీ, గౌతమ్‌నగర్, ఓల్డ్‌పాటిగడ్డ, నూర్‌బాగ్‌లలో ఆయన సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం ఇంచార్జి తలసాని సాయికిరణ్ యాదవ్, స్థానిక కార్పొరేటర్ టి.మహేశ్వరితో కల్సి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్‌బిటీనగర్ లో అంబేద్కర్, బాబూ జగజ్జీవన్ రామ్ ల విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ప్రచార రథాన్ని ప్రారంభించి శాంతి కపోతాలను ఎగురవేసారు. ప్రచారంలో అడుగడుగునా మహిళలు మంత్రికి బ్రహ్మరథం పట్టారు. నుదుటన కుంకుమ తిలకం దిద్ది మంగళ హారతులు పట్టి ఘన స్వాగతం పలికారు. ఈ ప్రచార కార్యక్రమంలో కార్పొరేటర్ మహేశ్వరి, డివిజన్ అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, జనరల్ సెక్రటరీ ఆరిఫ్, నాయకులు డి.వి.నరేందర్‌రావు, శ్రీహరి, శేఖర్, అఖిల్, అక్బర్, మెయిన్, రాజు, శ్రీను, ఖాలిద్ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించకుంటే కెసిఆర్‌పై పోటీ

**మాజీ సైనికుల జేఏసీ ప్రెసిడెంట్ రావుల రంగారెడ్డి**



సమావేశంలో మాట్లాడుతున్న రంగారెడ్డి తదితరులు

హైదరాబాద్, అక్టోబరు 31, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలోని మాజీ సైనికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని లేకుంటే మాజీసైనికుల తరపున కెసిఆర్‌పై పోటీ చేస్తానని ఎక్స్ సర్వీస్‌మెన్ జేసీసీ అధ్యక్షులు రావుల రంగారెడ్డి వెల్లడించారు. ఈమేరకు మంగళవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నవంబర్ 6న మేడ్చల్ జిల్లా శామీర్‌పేట్ మండలం అలియాబాద్ సిఎంఆర్ కన్వెన్షన్ వద్ద ర్యాలీ, సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దీనికి మంత్రి మల్లారెడ్డి, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు వినోద్‌కుమార్‌ను ఆహ్వానించామన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక మాజీ సైనికులను ప్రగతిభవన్‌కు ఆహ్వానించి మీ సమస్యలు పరిష్కరిస్తామని చెప్పి ఎళ్లుగడుస్తున్నా అది అమలుకు నోచుకోలేదన్నారు. ఈసమావేశంలో కమిటీ మెంబర్లు కామేశ్వర్‌రావు, రవి, రామకృష్ణ, టివిజి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అంతిమంగా న్యాయమే గెలిచింది: నైషదం సత్యనారాయణమూర్తి

చిక్కడపల్లి, అక్టోబరు 31 ప్రభాతవార్త: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును రాజకీయ కక్షలో భాగంగా జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం అక్రమకుసులో ఇరికించినా కూడా అంతిమంగా న్యాయమే గెలిచిందని ఎన్టీఆర్ వీరాభిమాని, బిజెపి సీనియర్ నేత నైషదం సత్యనారాయణమూర్తి అన్నారు. మంగళవారం చంద్రబాబుకు మధ్యంతర బెయిల్ బెయిల్ ఇవ్వడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ బాగ్‌లింగంపల్లి, చిక్కడపల్లిలో నైషదం సత్యనారాయణమూర్తి ఆధ్వర్యంలో బాణాసంచా కాల్చడంతో పాటు స్వీట్లు పంపిణీ చేశారు. ఆలయాల వద్ద కొబ్బరికాయలు కొట్టి చంద్రబాబు ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత హెడ్‌మాస్టర్ అనంతరాములు, బులిశెట్టి లక్ష్మయ్య, శ్రీను నాయుడు, కౌండిన్యప్రసాద్, మహిళా అభిమానులు తెలిపారు.

## భారత దేశ ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్‌పటేల్

**కార్పొరేటర్ పావనీ వినయకుమార్**

చిక్కడపల్లి, అక్టోబరు 31 ప్రభాతవార్త: భారత దేశ ఉక్కుమనిషిగా పేరును సంపాదించిన వ్యక్తి సర్దార్ వల్లభాయ్‌పటేల్ అని గాంధీనగర్ కార్పొరేటర్ ఎ.పావనీ వినయకుమార్ అన్నారు. భారతదేశ మొదటిఉపప్రధాన మంత్రి స్వర్గీయ సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి కార్యక్రమం మంగళవారం జవహర్‌నగర్‌లోని బిఎంఎస్ కార్యాలయం ఆవరణలో జరిగింది. ఈ కార్యక్రమం లో బిజెవైఎం పూర్వ జిల్లా అధ్యక్షుడు ఎ.వినయకుమార్, బిజెపి రాష్ట్ర నాయకుడు టి.గోపాల్, నేతలు బి.యాదగిరిగౌడ్, డి.స్వామిరెడ్డి. జి.శ్రీకాంత్, మహ్మద్ మహమూద్, సురేశ్‌కుమార్, పి.నర్సింగరావు, ఎస్.నర్సింహా, ఆనంద్‌రావు, డి.సత్యం, ప్రకాశ్‌యాదవ్, తేజ పాల్గొన్నారు.



## రాజకీయ లబ్ధికోసం పార్టీని వీడటం సరికాదు

**సికింద్రాబాద్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఎం.అనిల్‌కుమార్ యాదవ్**

ధర్నాచౌక్, అక్టోబర్ 31, ప్రభాతవార్త: రాజకీయ లబ్ధికోసం తల్లి లాంటి పార్టీని వీడటం సరికాదని సికింద్రాబాద్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఎం.అనిల్‌కుమార్ యాదవ్ అన్నారు. మంగళవారం రాంనగర్‌లోని రాజ్ ఫంక్షన్ హాల్ నందు ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎక్కడో ఉన్న వారిని గుర్తించి, పార్టీలో మంచి స్థానం కల్పించిన కాంగ్రెస్‌ను స్వలాభాల కోసం కొందరు వదిలేసి వెళ్లి పోవటం మంచి పద్ధతి కాదని, ఈ రోజు వేరే పార్టీల వారు గుర్తించే స్థాయికి వీరు ఎదగటానికి కారణం కాంగ్రెస్ పార్టీనేనని అన్నారు. ఇప్పుడు ఎవరైతే తొందరపడి పార్టీని వీడుతున్నారో, వారే రేపు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే పార్టీని వీడినందుకు బాధపడతారని హెచ్చరించారు.



150వ డివిజన్ చీపురు బస్తీలో పర్యటించిన బిఆర్ఎస్ అభ్యర్థి లాస్య నందిత తదితరులు

## కంటోన్మెంట్‌లో బిఆర్ఎస్‌ను గెలిపించాలి : లాస్య

కంటోన్మెంట్, అక్టోబర్ 31 ప్రభాతవార్త: పేద ప్రజల సంక్షేమం కోసం బిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధిని చూసి ప్రతి ఒక్కరు కారు గుర్తుకు ఓటు వేయాలని కంటోన్మెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి లాస్య నందిత తెలిపారు. మంగళవారం మోండా డివిజన్ లూసీ హోటల్ వెనుక భాగంలో ఉన్న చీపురు బస్తీలో ఆమె పర్యటించారు. ఈ సందర్భంగా లాస్య మాట్లాడుతూ వచ్చే నెల 30న ఓటర్లంతా కారుకు ఓటు వేసి రాష్ట్ర మంతా ఇంకు దెబ్బకు బిఆర్ఎస్ (పింకు) ప్రభుత్వం వచ్చేలా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి మాజీ కో-ఆప్షన్ సభ్యుడు నర్సింహ్మా ముదిరాజ్, బిఆర్ఎస్ నాయకులు బత్తుల నారాయణ, పింజర్ల మురళీ యాదవ్, అశోక్, సందీప్, సతీష్, ఎస్.రాము, శివకుమారి తదితరులు పాల్గొన్నారు.

## బిసి సమాజ్ స్టేట్ సెక్రెటరీగా బట్టు విజయరాజు

హైదరాబాద్, అక్టోబరు 31, ప్రభాతవార్త: బిసి సమాజ్ స్టేట్‌సెక్రటరీగా బట్టు విజయరాజు నియమితులయ్యారు. ఈమేరకు మంగళవారం రాష్ట్ర కార్యాలయంలో జరిగిన సమావేశంలో బిసి సమాజ్ వ్యవస్థాపక అధ్యక్షులు సంగెం సూర్యారావు విజయరాజుకు నియామకపత్రం అందజేశారు. ఈసందర్భంగా విజయరాజు మాట్లాడుతూ బిసిలకు రాజ్యాధికారమే ధ్యేయంగా పనిచేస్తామని ..రాష్ట్రంలోని బిసిలందరినీ ఏకతాటిపైకి తీసుకువచ్చే విధంగా కృషి చేస్తానని పేర్కొన్నారు.

## బిఆర్ఎస్‌ను గెలిపించండి



కార్యక్రమంలో పాల్గొన్న యాకుత్‌పుర నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థి సామ సుందర్‌రెడ్డి

యాకుత్‌పుర, అక్టోబరు 31 ప్రభాతవార్త : పాతబస్తీ యాకుత్‌పుర అసెంబ్లీ నియోజకవర్గంలో బిఆర్ఎస్‌ను గెలిపించాలని నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థి సామ సుందర్‌రెడ్డి కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం సామ సుందర్‌రెడ్డి నియోజకవర్గం పరిధిలోని ఎస్ఆర్‌టి కాలనీలో పర్యటించారు. అనంతరం స్థానిక బిఆర్ఎస్ మహిళా గ్రూపు నాయకురాళ్లతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో రాష్ట్రం అన్ని రంగాలలోను అభివృద్ధి సాధించిందని, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు యాకుత్‌పుర నియోజకవర్గంలో బిఆర్ఎస్ విజయం కోసం పాటు పడాలని కోరారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ తప్పకుండ అధికారంలోకి వస్తుందని సామ సుందర్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చాంద్రాయణగుట్ట అసెంబ్లీ నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థి ముప్పిడి సీతారాంరెడ్డితో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

### బిజెపిలోకి చేరికలు

జీడిమెట్ల, అక్టోబర్ 31, ప్రభాతవార్త : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, రంగారెడ్డి నగర్ 127 డివిజన్ పరిధిలోని నందానగర్‌లోని వివిధ పార్టీలకు చెందిన 50మంది నాయకులు, కార్యకర్తలు మంగళవారం బిజెపి ఓబిసి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఏర్వ వెంకటరమణ ఆధ్వర్యంలో గాజులరామారంలోని పార్టీ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ బిజెపి అభ్యర్థి కూన శ్రీశైలంగౌడ్ సమక్షంలో బిజెపిలో చేరారు.

## కాంగ్రెస్ అభ్యర్థి బండి రమేష్ విస్తృత ప్రచారం



ప్రచారంలో పాల్గొన్న బండి రమేష్

బాలానగర్ జోన్ ప్రతినిధి, అక్టోబర్ 31, ప్రభాతవార్త : కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బండి రమేష్ మంగళవారం ఎన్ఆర్ఎస్‌ఏ కాలనీ, సిబిసిఐడి కాలనీ, ఐఆర్ఎస్‌ఏ కాలనీ, ఐడిపిసి కాలనీలోని పాదయాత్ర చేశారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి రాబోతుందని కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బండి రమేష్ పేర్కొన్నారు. పాదయాత్రలో భాగంగా బండి రమేష్ ఇంటింటికి వెళ్ళి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. కాం గ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి కార్యక్రమాలు నేటికి దర్శనమిస్తున్నాయి తప్పా బిఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి కార్యక్రమాలు కొండను తవ్వి ఎలుకను పట్టినట్టు ఉందని ఎద్దేవా చేశారు. ప్రతీ గ్రామానికి విద్యుత్ స్తంభాలు, విద్యుత్ సరఫరా, రోడ్లు, బస్సు సౌకర్యం కల్పించింది కాంగ్రెస్ పార్టీ అని గుర్తు చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వం కన్నా ముందే ప్రతి గ్రామంలో ఇంటింటికి త్రాగునీటి సౌకర్యం కల్పించింది, ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పాలనపై ప్రజలకు విరక్తి: మాజీ ఎంపి అంజన్‌కుమార్‌యాదవ్



ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న మాజీ ఎంపీ, ముషీరాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి అంజన్‌కుమార్ యాదవ్

ధర్నాచౌక్, అక్టోబర్ 31, ప్రభాతవార్త: బీఆర్ఎస్ పాలనపై తెలంగాణ ప్రజలు విరక్తి చెందారని మాజీ ఎంపీ, ముషీరాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి అంజన్‌కుమార్ యాదవ్ స్పష్టం చేశారు. మంగళవారం ఆయన కవాడిగూడ డివిజన్‌లోని ధోబీ గల్లీ, ఎంసీహెచ్ క్వార్టర్స్, ఈశ్వరమ్మ బాద, జమిందార్ క్వార్టర్స్, సూరజ్‌నగర్, అడ్వకేట్ కాలనీలలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అంజన్‌కుమార్ యాదవ్ ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ మానిఫెస్టోలోని ఆరు గ్యారంటీ పథకాలను ప్రజలకు తెలియచేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణలోనే కాదు ముషీరాబాద్ నియోజకవర్గంలో సైతం కాంగ్రెస్ పార్టీ గెలుస్తోందని అన్నారు. బీజేపీ, బీఆర్ఎస్‌లు కలిసి రాష్ట్రాన్ని, దేశాన్ని దోచుకుతింటున్నాయని, రాబోయే ఎన్నికలలో ప్రజలు వారికి బుద్ధి చెప్పటానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. డివిజన్ అధ్యక్షులు పి.భాస్కర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ప్రచార కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ వాజిద్ హుస్సేన్, కేఆర్‌కే ప్రసా ద్, పి.శాంతకుమార్, సంజయ్‌సింగ్, గుర్రం శంకర్, మధుమతి, వి.డి. కృష్ణ, ధర్మేందర్, లక్ష్మణ్, ప్రభాకర్, శేఖర్, కవిత, మల్లేష్ యాదవ్ పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌లో చేరిన విష్ణువర్ధన్‌రెడ్డి



పార్టీలోకి ఆహ్వానిస్తున్న మాగంటి గోపినాథ్

ఫిల్మ్‌నగర్, అక్టోబర్ 31, ప్రభాతవార్త: కాంగ్రెస్ సీనియర్ నాయకులు పీజెఆర్ తనయుడు, జూబ్లీహిల్స్ మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధన్‌రెడ్డి తమ అనుచరులతో కలిసి మంగళవారం బిఆర్ఎస్ పార్టీలో చేరారు. తెలంగాణ భవన్ లో బిఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కెసిఆర్ సమక్షంలో శాలువాకప్పి విష్ణువర్ధన్‌రెడ్డిని పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మంత్రి గంగుల కమలాకర్, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు బిఆర్ఎస్ పార్టీ జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి గోపినాథ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విష్ణువర్ధన్‌రెడ్డి అనుచరులు పెద్ద ఎత్తున పాల్గొని సంబరాలు జరుపుకున్నారు.

## మెరుగైనా వైద్య సేవలకు ఉచిత వైద్య శిబిరం

యూసుఫ్‌గూడ, అక్టోబర్ 31, ప్రభాతవార్త : పేద ప్రజలకు మెరుగైనా వైద్య సేవలు అందించేందుకు గాను ఉచిత ఆయుర్వేద వైద్య శిభిరం ఏర్పాటు చేయడం జరిగిందని సంఘసేవకులు తెలంగాణ విద్యుత్ అధికారి కల్లెం శ్రీనువాస్‌రెడ్డి అన్నారు. మంగళవారం కళ్యాణ నగర్ వెంచర్ శ్రీ వివేకానంద పార్కు వద్ద ప్రభుత్వ ఆయుర్వేద చికిత్సాలయం ఆధ్వర్యంలో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరాన్ని ఏర్పాటుచేశారు. ఈశిబిరంలో దీర్ఘ కాలిక వ్యాధులైన మధుమేహం, రక్త పోటు, పక్షవాతం, కీళ్ళ నొప్పుడు, తదితర సమస్యలతో పాటు అన్ని రకాల ఆరోగ్య సమస్యలకు అనుభవజ్ఞులైన వైద్యులు పరిక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందజేశారు. దాదాపు 200మందికి పరిక్షలు నిర్వహించి అవసరమయిన వారికి మందులను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో కళ్యాణ్‌నగర్ వెంచర్ 3 రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధానకార్యదర్శి ప్రభాకర్ రావు, వీరేందర్ రెడ్డి, సుబ్బారావు, వైద్యులు రాజేశ్వరి, చంద్రశేఖర్, కవితా రాథోడ్, మంజుల, గీత, తదితరులు పాల్గొన్నారు.

## ఎంపి కొత్త ప్రభాకర్ రెడ్డి హత్యాయత్నం దారుణం

**బీఆర్ఎస్ కార్మిక విభాగం అధ్యక్షులు మోతె శోభన్‌రెడ్డి**



మాట్లాడుతున్న మోతె శోభన్ రెడ్డి

తార్నాక, అక్టోబర్ 31 ప్రభాతవార్త: ఎంపి కొత్త ప్రభాకర్ రెడ్డి హత్యాయత్నాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని బీఆర్ఎస్ కార్మిక విభాగం అధ్యక్షులు మోతె శోభన్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన తార్నాకలోని డిప్యూటీ మేయర్ క్యాంపు కారాయంలో ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో ఓటమి భయంతోనే కాంగ్రెస్ హత్య రాజకీయాలకు తెరలేపిందని ఆరోపించారు. ఈ ఘటనపై పోలీసులు సమగ్ర విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. కాంగ్రెస్ రక్త చరిత్ర అందరికి తెలిసిందే అన్నారు. అధికారం కోసం అనేక అడ్డదారులు తొక్కుతున్న కాంగ్రెస్ పార్టీని అందరు గమనిస్తున్నారని వారికి తగిన గుణపాఠం చెబుతారని పేర్కొన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ ఇలాంటి ఘటనలను మానుకోవాలని లేకుంటే ప్రజలే గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.

## మంచి పేరు ప్రతిష్టలు కలిగిన యువతీ యువకులకు, మహిళలకు పెద్ద పీట





ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీనుంచి అభ్యర్థిగా ప్రభాకర్ చాగంటికి బి ఫారం అందజేస్తున్న పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గూడురి చెన్నారెడ్డి

యూసుఫ్‌గూడ, అక్టోబర్ 31, ప్రభాతవార్త : ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీ సమాజంలో మంచి పేరు ప్రతిష్టలు కలిగిన యువతి యువకులకు, మహిళలకు పెద్ద పీట వేస్తుందని ఆ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గూడురి చెన్నారెడ్డి అన్నారు. ఎర్రగడ్డలోని పార్టీ కార్యలయంలో విద్యావేత్త సామాజిక కార్యకర్త ప్రజానీకానికి ఎళ్ళవేళల అందుబాటులో ఉండే ప్రభాకర్ చాగంటికి జనగామ నియోజవర్గం నుంచి బి ఫారంను అందజేశారు. ఈకార్యక్రమంలో పార్టీ ప్రధానకార్యదర్శి కెహెచ్ఎస్ శర్మ, మహిళా విభాగం ఇన్‌చార్జ్ చింతపల్లి శోభారెడ్డి, యూత్ అధ్యక్షులు మహేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ మైనార్టీ సమావేశం



బిఆర్ఎస్ సమావేశంలో మాట్లాడుతున్న నాంపల్లి ఇన్‌చార్జ్ సిహెచ్.ఆనంద్ కుమార్‌గౌడ్

అప్జల్‌గంజ్, అక్టోబర్ 31ప్రభాతవార్త: రాష్ట్ర హోంశాఖ మంత్రి మహమ్ముద్‌అలీ అధ్యక్షతన హైదరాబాద్ జిల్లా మైనార్టీ బిఆర్ఎస్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సిరిసిల్ల బిఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి కెటిఆర్, నాంపల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ ఇన్‌చార్జ్ సిహెచ్.ఆనంద్ కుమార్‌గౌడ్, నియోజకవర్గం బిఆర్ఎస్ మైనార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. గోషామ హాల్ నియోజకవర్గం బిఆర్ఎస్ ఇన్‌చార్జ్ నందకిషోర్‌వ్యాస్ ఆధ్వర్యంలో మైనార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అభివృద్ధి కొనసాగాలంటే ప్రకాశ్‌గౌడ్‌కు అండగా ఉందాం

**మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్**



బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్‌లోని 15.వార్డులో ప్రకాశ్‌గౌడ్‌కు ఓట్లు వేయాలని ప్రచారం చేస్తున్న మేయర్, డిప్యూటీ మేయర్ తదితరులు

నార్సింగి, అక్టోబర్ 31 ప్రభాతవార్త : రాజేంద్రనగర్ నియోజకవర్గంలో అభివృద్ధి కొనసాగాలంటే హ్యాట్రిక్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌కు అండగా నిలుద్దామని బండ్లగూడ జాగీర్ మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్, డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డిలు పేర్కొన్నారు. మంగళవారం కార్పొరేషన్ పరిధిలోని 13,15.వ,వార్డులలో బిఆర్ఎస్ అభ్యర్థి ప్రకాశ్‌గౌడ్‌కు ఓట్లు వేయాలని జోరుగా ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి కారు గుర్తును చూపించి, వచ్చే ఎన్నికల్లో మరోమారు ప్రకాశ్‌గౌడ్‌ను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఏ ఇంటికెళ్లినా ప్రజలు బీఆర్ఎస్ పార్టీ నాయకులకు బ్రహ్మరథం పడుతున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంక్షేమాభివృద్ధి ఫలాలే బిఆర్ఎస్‌కు విజయాన్ని అందిస్తాయన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఆసరా పింఛన్లు, కళ్యాణలక్ష్మీ, కేసీఆర్‌కిట్లు, ఇంటింటికి సురక్షితమైన మంచినీటి సరఫరా, కోటిన్నర ఎకరాలకు సాగునీరు, రైతు బంధు, రైతు భీమా, ధాన్యానికి గిట్టుబాటు ధర అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని తెలిపారు. సంక్షేమం, అభివృద్ధి రెండింటిని పరుగులు పెట్టించిన బీఆర్ఎస్ ప్రభుత్వానికి పట్టం కడితేనే మన నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. కుగ్రామాలున్న రాజేంద్రనగర్ ప్రాంతం ఇప్పుడు హైటెక్‌సిటీని తలదన్నేలా అభివృద్ధి చెందిందంటే దాని వెనుకాల ప్రకాశ్‌గౌడ్, బిఆర్ఎస్ ప్రభుత్వాల కృషి దాగి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ అధ్యక్షులు సురేష్‌గౌడ్, సహకార సంఘం చైర్మన్ రాందాస్, కార్పోరేటర్లు చంద్రశేఖర్, సంతోషి రాజిరెడ్డి, రవీందర్‌రెడ్డి, పద్మావతి పాపయ్య యాదవ్, సాగర్‌గౌడ్, అస్లాం, సీనియర్ నేతలు గోపాల్, నాగరాజు, పాండు, ఖాజా, అంతారం నరేష్, రాజు, రాంప్రసాద్, రాము, మల్లేష్ యాదవ్, సుందర్‌గౌడ్, సంపత్, రాజు, నర్సింగ్‌రావ్, సాధిక్, సదానంద్ గౌడ్, కుమార్ యాదవ్, పాల్గొన్నారు.

### ఇందిరా శయాలను స్ఫూర్తిగా తీసుకోవాలి : నంది కంటి రవి

అడ్డగుట్ట, అక్టోబర్ 31 ప్రభాతవార్త: భారత మాజీ ప్రధాని ఇందిరా గాంధీ సేవలను స్ఫూర్తిగా తీసుకొని ఆమె అడుగుజాడల్లో నడవాలని కాంగ్రెస్ నగర ఉపాధ్యక్షులు నంది కంటి రవి తెలిపారు. ేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆర్.డి.నాగేశ్ యాదవ్, డి.బాబు రావ్, వేణు, సాల్మాన్, గుండె రామక్రిష్ణ, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా అవసరాల పార్టీ బిఆర్ఎస్

**ఎమ్మెల్యే మాధవరం**



చంద్రాగార్డెన్‌లో బిఆర్ఎస్ పార్టీ బూత్ స్థాయి కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే మాదవరం కృష్ణారావు, కార్పోరేటర్ సబీహాగౌసుద్దీన్

యూసుఫ్‌గూడ, అక్టోబర్ 31, ప్రభాతవార్త : ప్రజా అవసరాలను తెలుసుకుని వారికి అన్ని విధాల సౌకర్యాలు కల్పించే పార్టీ బిఆర్ఎస్ పార్టీ అనీ ఎమ్మెల్యే మాదవరం కృష్ణారావు అన్నారు. మంగళవారం చంద్రాగార్డెన్‌లో బిఆర్ఎస్ పార్టీ బూత్ స్థాయి కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకప్పుడు ఈడివిజన్ పరిధిలోని సబ్దార్‌నగర్ రాజీవ్ గాంధీనగర్ అధ్వానంగా ఉండేదని నేడు అన్ని రకాల మౌళిక సదుపాయాలతో ప్రజలంతా సంతోషంగా ఉండాలని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు కళ్యాణ లక్ష్మీ, షాదీముబారక్, సిఎం రిలీఫ్ ఫండ్, వంటి పథకాలు ఈడివిజన్‌లో అత్యధికంగా ఇవ్వడం జరిగిందన్నారు. అంతేకాకుండా నేడు గల్లి గల్లికి సిసిరోడ్లు, ఇండోర్ స్టేడియంలు ట్రాఫిక్ సమస్యను అరికట్టేందుకు ఈప్రాంత వాసుల కోసం ఫ్లైయర్ నిర్మించామన్నారు. వర్షం వస్తే ఈప్రాంత ప్రజలు ఎంతో ఇబ్బందులు పడుతున్నారని నేడు నాలాలు అభివృద్ధి చేసి ఈసమస్యను పూర్తి స్థాయిలో అరికట్టామన్నారు. అంతేకాకుండా శివాజి నగర్‌లో రోడ్డు సమస్య ఉండేదని ఒక మహిళ తెలుపగా తానే స్వయంగా రంగంలోకి దిగి ఆపనులను పూర్తిచేశానని గుర్తుచేశారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గం మైనార్టీసెల్ అధ్యక్షులు ఎమ్‌డి గౌసుద్దీన్, డివిజన్ అధ్యక్షులు లింగాల ఆయిలయ్య, కోఆర్డినేటర్ వీరారెడ్డి, ప్రధాన కార్యదర్శి పిల్లి తిరుపతి, డివిజన్ యువజన విభాగం అధ్యక్షులు దేవిరింటి మస్తాన్‌రెడ్డి, ఎమ్‌ఏ రహీమ్, నాగుల సత్యం, జాహేద్ షరీఫ్, సయ్యద్ నజీర్, కొండం సంపత్‌రెడ్డి, జ్ఞానేశ్వర్, యోగిరాజు స్వామి, రాము యాదవ్, మొగలిరాజు, పార్వతమ్మ, లక్ష్మీ, ముత్యాల దుర్గ, హమీద్, సయ్యద్‌రియాజ్, శ్యామ్ సుందర్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

హ్యాపీ బర్త్‌డే



ప్రవల్లిక
తల్లిదండ్రులు : మాధవి, యోగేందర్



వికాస్‌యాదవ్
తల్లిదండ్రులు : శ్వేత, విజయ్

## ఇంటింటి ప్రచారం చేసిన బిఆర్ఎస్ శ్రేణులు

సంజీవరెడ్డి నగర్, అక్టోబర్ 31, (ప్రభాతవార్త) : సనత్‌నగర్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్‌కు ఓటు వేయవలసిందిగా మంగళవారం అమీర్‌పేట్ డివిజన్‌లో పార్టీ శ్రేణులతో కలిసి డివిజన్ అధ్యక్షులు ఎం. హనుమంతరావు ప్రచారాన్ని ఉధృతం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్‌లో జరిగిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను జెట్ స్పీడ్‌తో తీసుకువెళ్తున్న ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వాన్ని బలపరుస్తూ తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలో నెంబర్ వన్‌గా తీర్చిదిద్దిన కెసిఆర్‌ను మరోసారి గెలిపించి హ్యాట్రిక్ విజయాన్ని అందించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో వనం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



పండితులతో ఆశీర్వాదం తీసుకుంటున్న శ్రీశైలంగౌడ్

జీడిమెట్ల, అక్టోబర్ 31, ప్రభాతవార్త : కుత్బుల్లాపూర్ బిజెపి అభ్యర్థి కూన శ్రీశైలంగౌడ్ మంగళవారం నర్సాపూర్ మండలం, చాకలిమెట్లలోని శ్రీ శంకర ఆంజనేయ స్వామి ఆలయంలో స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి రావాలని, తెలంగాణలో ప్రజా వ్యతిరేక కెసిఆర్ ప్రభుత్వం అంతం కావాలని కోరుకున్నట్లు కుత్బుల్లాపూర్ బిజెపి అభ్యర్థి కూన శ్రీశైలంగౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి అసెంబ్లీ కన్వీనర్ బుచ్చిరెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గడ్డం రాజేందర్‌రెడ్డి, ఓబిసి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జెకె శేఖర్ యాదవ్, ఏర్వ వెంకటరమణ, జిల్లా ఉపాధ్యక్షులు గరిగె శేఖర్ ముదిరాజ్, డివిజన్ ఇంచార్జీ మోతె శ్రీనివాస్ యాదవ్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీకి అనుకూల పవనాలు వీస్తున్నాయి



బౌద్ధనగర్ ఎన్నికల ప్రచారంలో బతుకమ్మ ఆడుతున్న కాంగ్రెస్ అభ్యర్థి ఆదం సంతోష్‌కుమార్

సికింద్రాబాద్, అక్టోబర్ 31 ప్రభాతవార్తః తెలంగాణ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీకి అనుకూల పవనాలు వీస్తున్నాయని, ఈయేడు డిసెంబర్ నెలలో కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ఖాయమని సికింద్రాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదం సంతోష్ కుమర్ ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బౌద్ధనగర్ డివిజన్‌లోని అంబర్‌నగర్, లలితానగర్, కౌసర్ మసీదు, వారాసిగూడ, బౌద్ధనగర్ తదితర ప్రాంతాల్లో పాదయాత్ర జరిపారు. ఇంటింటికి వెళుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యాక్రమంలో మాజీ కార్పొరేటర్ ఆదం ఉమాదేవి, షకీల్‌ఖాన్; వాహిద్ ఇతర నేతలు పాల్గొన్నారు.

## ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి : జంపన



బోయిన్‌పల్లిలో ఓటర్ల జాబితాను పరిశీలిస్తున్న జంపనప్రతాప్

కంటోన్మెంట్, అక్టోబర్ 31 ప్రభాతవార్త: సమాజంలో ఓటు హక్కు ఎంతో విలువైందని, అందు వల్ల నవంబర్ 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపనప్రతాప్ తెలిపారు. మంగళవారం కంటోన్మెంట్ ఎన్నికల విభాగం సిబ్బంది బోయిన్‌పల్లిలో ఇంటింటా ఓటర్ల సర్వే నిర్వహించారు. ఎన్నికల నియమ నిబంధనలు, ఓటు హక్కు ప్రముఖ్యతపై పలువురికి వివరించారు. ఓటు దుర్వినియోగం కాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఓటు వేసే సమయంలో బాధ్యతాయుతంగా మెలగాలన్నారు. ఈకార్యక్రమంలో ఎన్నిలక విభాగం సిబ్బంది గణేష్, మాజీ బోర్డు సభ్యురాలు జంపన విద్యావతిలు పాల్గొన్నారు.

### ఎన్నికల ప్రచారం చేపట్టిన కార్పొరేటర్ దొడ్ల

బాలానగర్ జోన్ ప్రతినిధి, అక్టోబర్ 31 ప్రభాతవార్త: మెజార్టీతో గెలిపించుకోవడానికి డివిజన్ తరపునుండి కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ మంగళవారం పాదయాత్ర చేస్తూ ఇంటింటికి వెళ్ళి ప్రచార కార్యక్రమం చేపట్టారు. ఇంటింటికి వెళ్ళి కాలనీ వాసులను ఆప్యాయంగా పలకరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం నిర్వహించారు.

## చేసిన అభివృద్ధిని చూసి ఓటెయ్యండి

**కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటాను : ప్రభుత్వవిప్ గాంధీ**



సమావేశంలో మాట్లాడుతున్న అరికెపూడి గాంధీ

బాలానగర్ జోన్ ప్రతి నిధి, అక్టోబర్ 31, ప్రభాతవార్త : కార్యకర్తలే పార్టీకి శ్రీరామ రక్ష, కార్యకర్తలను కంటికి రెప్పలా చూసుకుంటానని మంచి పనులు ఎన్నో చేశాం మళ్ళీ ఆశీర్వదించండి మరింత అభివృద్ధి చేస్తామని ప్రభుత్వవిప్ అరికెపూడి గాంధీ పేర్కొన్నారు. కూకట్‌పల్లి డివిజన్ పరిధిలోని శేషాద్రి కమ్యూనిటీ హాల్‌లో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, కార్పొరేటర్ మాధవరం రంగారావులతో కలిసి ప్రభుత్వవిప్ అరికెపూడి గాంధీ పాల్గొని ప్రసంగించారు. పార్టీకి కార్యకర్తలే పట్టుకొమ్మలని, కార్యకర్తలే పార్టీకి శ్రీరామరక్ష అని, ఈరోజు యువత అంతా బిఆర్ఎస్ వైపే ఉందని రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ విజయానికి అహర్నిశలు కృషి చేయాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రలజకు వివరిస్తూ ఓట్లు అడగాలని కార్యకర్తలకు దిశ నిర్దేశం చేశారు. రాబోయే ఎన్నికల్లో అనుసరించాల్సిన విధి విధానాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు, మహిళ నాయకురాలు, అభిమానులు పాల్గొన్నారు.

## అన్ని వర్గాల మద్దతు మజ్లిస్‌కే: ఎమ్మెల్యే కౌసర్ మోహియుద్దీన్



కండువా కప్పి పార్టీలో ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే కౌసర్

మెహిదీపట్నం, అక్టోబర్ 31, ప్రభాతవార్త : అన్ని వర్గాల మద్దతు మజ్లిస్ పార్టీకే ఉందని కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మోహియుద్దీన్ అన్నారు. కుల, మతాలకు అతీతంగా కార్వాన్ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడంతోనే వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు మజ్లిస్ పార్టీలో చేరుతున్నారని తెలిపారు. మంగళవారం టోలిచౌకిలోని పార్టీ కార్యాలయం వద్ద లంగర్‌హౌస్ డివిజన్‌కు చెందిన తంగడపల్లి మేఘరాజ్‌లతో పాటు పలువురు నేతలు మజ్లిస్ పార్టీలో చేరడంతో వారికి పార్టీ కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కౌసర్ మోహియుద్దీన్ మాట్లాడుతూ.. కార్వాన్ నియోజకవర్గ అభివృద్ధి కోసం కోట్లాది నిధులను విడుదల చేయించి అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. మజ్లిస్ పార్టీ లంగర్‌హౌస్ డివిజన్ సీనియర్ నాయకులు తంగడపల్లి శివశంకర్ తదితరులున్నారు.

## సంక్షేమ పథకాలే గెలిపిస్తాయి

**బూత్ లెవెల్ సమావేశంలో దానం నాగేందర్**




జూబ్లీహిల్స్ డివిజన్ బూత్‌స్థాయి కార్యకర్తల సమావేశంలో బిఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే దానం నాగేందర్‌ను సత్కరిస్తున్న కార్పోరేటర్ వెల్దండ వెంకటేష్

ఫిల్మ్‌నగర్, అక్టోబర్ 31, ప్రభాతవార్త: ఖైరతాబాద్ నియోజకవర్గంలో తాను చేపట్టిన సంక్షేమ పథకాలే తనను మళ్ళీ ఎమ్మెల్యేగా గెలిపిస్తాయని ఖైరతాబాద్ బిఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే నాగేందర్ అన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల లబ్ధిదారులు నియోజకవర్గంలో 13వేల మంది ఉన్నారన్నారు. జూబ్లీహిల్స్ డివిజన్ బూత్ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం బంజారాహిల్స్‌లోని లేక్ వ్యూ బంజారా భవన్‌లో మంగళవారం జూబ్లీహిల్స్ డివిజన్ కార్పొరేటర్ వెల్దండ వెంకటేష్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే దానం నాగేందర్ మాట్లాడుతూ నియోజకవర్గంలో బిఆర్ఎస్ కార్యకర్తలు ఇంటింటికి వెళ్ళి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను వివరించాలన్నారు. అనంతరం ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌ను కార్పొరేటర్ వెల్దండ వెంకటేష్ శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మామిడి నర్సింగరావు, బిఆర్ఎస్ ఎస్‌సి సెల్ హైదరాబాద్ విభాగం మాజీ అధ్యక్షులు రామ్ చందర్, కాజా సూర్యనారాయణ, నాయకులు మంగళారపు లక్ష్మణరావు, బండ సురేష్, బిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా సర్దార్ వల్లభాయి పటేల్ జయంతి

మెహిదీపట్నం, అక్టోబర్ 31, ప్రభాతవార్త : స్వాతంత్ర్య సమరయోదుడు, ఉక్కు మనిషి, భారత మాజీ హోంశాఖ మంత్రి సర్ధార్ వల్లబాయి పటేల్ జయంతి వేడుకలు మంగళవారం గుడిమల్కాపూర్‌ని జనహిత కార్యాలయంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర నాయకులు దేవర శ్రీనివాస్, కార్వాన్ నియోజకవర్గ నాయకులు దేవర వంశీలు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ..స్వాతంత్ర్యం అనంతరం భారతదేశంలోని సంస్థానాలను ప్రభుత్వంలో విలీనం చేయడానికి గట్టిగా కృషి చేసి సఫలుడైన వ్యక్తి సర్ధార్ వల్లబాయి పటేల్ అని కొనియాడారు. కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు గంగాధర్, నామ యాదగిరినేత, అనీల్, విజాయానంద్, మహిపాల్, లక్ష్మినారాయణ, అర్పన్, ప్రభుపూజారి, సందేష్ యాదవ్, సాయి, విషాల్, లక్ష్మన్, బాలకృష్ణ, కార్యకర్తలు ఉన్నారు.

## రానున్న ఎన్నికల్లో బీరఎస్‌ను గెలిపించాలి

సికింద్రాబాద్, అక్టోబర్ 31 ప్రభాతవార్తః సనత్‌నగర్ నియోజకవర్గంలో ఘన నీయమైన అభివృద్ధిని జరిపిన మంత్రి, బీఆర్ఎస్ సనత్‌నగర్ నియోజకవర్గం అభ్యర్థి తలసాని శ్రీనివాస్ యాదవ్ అఖండమైన మెజారిటీతో గెలిపించాలని బీఆర్ఎస్ పద్మారావునగర్ ఇంచార్జి గుర్రం పవన్‌కుమార్ గౌడ్ కోరారు. తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆదేశాల మేరకు పద్మారావునగర్‌లో ఎన్నికల ప్రచారం జరిపారు. ఈ కార్యాక్రమంలో కావేటి శ్రీనివాస్, బన్సీలాల్‌పేట్ డివిజన్ అధ్యక్షుడు ఎల్. వెంకటేషన్ రాజు, మహేష్, నిమ్మ నాగలక్ష్మి ఇతర నేతలు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ లో చేరిన బీజేపీ మేడ్చల్ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు

బేగంపేట అక్టోబరు 31,ప్రభాతవార్త : కూకట్‌పల్లి నియోజకవర్గం ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ బీజేపీ కార్పొరేటర్ అభ్యర్థి, మేడ్చల్ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు ఏనుగుల తిరుపతి మంత్రి కేటీఆర్ సమక్షంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు,ఎమ్మెల్సీ నవీన్‌కుమార్,ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరితో పాటుగా నాయకులు మేడ్చల్ ఎస్సీ మోర్చా వైస్ ప్రశిడెంట్ గుండాల జగదీష్ బాబు,కిసాన్ మోర్చా డివిజన్ ప్రశిడెంట్ కె.రమేష్,అరుణ్,లోకేష్‌కుమార్ , మనీష్,సతీష్,హర్షసింగ్ కిరణ్‌లు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు నరేంద్రగౌడ్,మక్కల నర్సింగరావు, ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.

## మళ్లీ కెసిఆరే సిఎం: కాలేరు ధీమా



సమావేశంలో మాట్లాడుతున్న కాలేరు వెంకటేష్

హైదరాబాద్, అక్టోబరు 31 ప్రభాతవార్త: వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ విజయం తథ్యమని, మళ్ళీ కెసిఆర్ సిఎం కావడం ఖాయమని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ స్పష్టం చేశారు. బాగ్ అంబర్‌పేట డివిజన్‌లో త్రిశూల కన్వేన్షన్ సెంటర్‌లో బాగ్ అంబర్‌పేట డివిజన్ బూత్‌స్థాయి కమిటి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కార్పొరేటరు పద్మావెంకట్‌రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు చంద్రమోహన్, సీని యర్ నాయకులు రవీందర్‌రావు, గెలవయ్య, ఆఫ్రోజ్ పటేల్‌తో కలిసి నిర్వ హించిన ఈ సమావేశం సభ్యులకు పలు సూచనలు చేసి వారి ఉత్సాహన్ని నింపారు. ఈ సందర్భంగా కాలేరు మాట్లాడుతూ తాను ఎమ్మెల్యే అయిన తరువాత బాగ్ అంబర్‌పేటలో చేసిన అభివృద్దిని బూత్ కమిటీ సభ్యులకు వివరించారు. ప్రజలందరిని కలిసి కెసిఆర్ చేసిన అభివృద్ధి, సంక్షేమ పథ కాలను వివరిచారు. సిఎం కెసిఆర్ ప్రకటించిన ఎన్నికల మ్యానిఫెస్టో ద్వారా పథకాల దిశా నిర్దేశం చేశారు. అనంతరం ఎమ్మెల్యే గోల్నాక విడిజన్‌లోని వడ్డెర బస్తీ, అన్నపూర్ణమ్మనగర్, లాల్‌బాగ్‌లో పాదయాత్ర నిర్వహించారు.



రివార్డులు అందుకుంటున్న ముషీరాబాద్ పోలీసులు

## ముషీరాబాద్ పోలీస్ టీం కు రివార్డు

ధర్నాచౌక్, అక్టోబర్ 31, ప్రభాతవార్త: మర్డర్ కేసును చేధించిన ముషీరాబాద్ పోలీస్ టీంను రివార్డుతో నగర కమీషనర్ అభినందించారు. మంగళవారం కమిషనర్ కార్యాలయంలో ముషీరాబాద్ సీఐ జహంగీర్ యాదవ్, డీఐ వెంకటరెడ్డి, ఎస్ఐ ప్రసాద్‌రెడ్డి, చలపతిరెడ్డి, ప్రేమ్ కుమార్, హెడ్ కానిస్టేబుల్ కే.కిషోర్, కానిస్టేబుల్ ఎం. ప్రకాష్, జి.సాయికుమార్‌లకు కమీషనర్ శుభాకాంక్షలు తెలియచేశారు. గత నాలుగు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న మర్డర్ కేసును చేధించిన వీరందరికీ కమీషనర్ రివార్డు అందచేశారు.

## ఇందిరాగాంధీ వర్ధంతి వేడుకలు



ఇందిరాగాంధీ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న పార్టీ శ్రేణులు

పేట్‌బషీరాబాద్, అక్టోబర్ 31, ప్రభాతవార్త: దివంగత మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరా గాంధీ వర్ధంతిని పురస్కరించుకుని కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజగిరి డిసిసి ఉపాధ్యక్షులు దమ్మని శ్రావణ్ కుమార్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ అవిజా జేమ్స్, డిసిసి కార్యదర్శి శ్రీనివాస్, వీరేశం గుప్తా, సురేందర్‌రెడ్డి, వీరేశం, అందరి రావ్, మహిళా జిల్లా అధ్యక్షురాలు ఆర్.లక్ష్మీ, డివిజన్ అధ్యక్షురాలు కౌసల్య, యాదమ్మ, సరిత, లలిత, వాసీనా బేగం తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌లో చేరిన ఎంఐఎం, కాంగ్రెస్ నాయకులు



నార్సింగి మున్సిపల్ వైస్ ఛైర్మన్ వెంకటేష్ యాదవ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్, ఎంఐఎం నాయకులు

నార్సింగి, అక్టోబర్ 31 ప్రభాతవార్త : నార్సింగి మున్సిపల్ వైస్ ఛైర్మన్ గొర్ల వెంకటేష్ యాదవ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్, ఎంఐఎం నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వెంకటేష్ యాదవ్ మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఇతర పార్టీల నాయకులు, కార్యకర్తలంతా బీఆర్ఎస్ లో చేరుతున్నారన్నారు. అన్నదాతల అభ్యున్నతికి అగ్రపీఠం వేసిన ఏకైక రాష్ట్రం తెలంగాణ అని పేర్కొన్నారు. రైతు బంధు, రైతు భీమా, పండిన ధాన్యంకు గిట్టుబాటు ధర కల్పించడం ఇలా అడుగడుగునా అన్నదాతలను ఆదుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి తలారి మల్లేష్ ముదిరాజ్, నాయకులు మహ్మూద్, నిజాముద్దీన్, పార్టీలో చేరిన వారు ఇక్బాల్, మోయిన్, భాస్కర్‌రెడ్డి, ఎజాజ్, మక్బూల్ పాల్గొన్నారు.

## నేడు ప్రశాంత్ హిల్స్ నందు విద్యుత్ సరఫరా నిలిపివేత

నిజాంపేట్, అక్టోబర్ 31, ప్రభాతవార్త: నిజాంపేట్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని ప్రశాంత్ హిల్స్ సబ్ స్టేషన్‌లో నేడు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని నిజాంపేట్ ఏఈ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 33/11 కెవి విద్యుత్ లైన్ల మరమ్మత్తులో భాగంగా బ్రింధావన్ హిల్స్, ప్రశాంత్ హిల్స్, మధురానగర్, సైదప్ప బస్తీ, రాజధాని స్కూల్ పరిసరాలు, బండారి రోడ్ నెంబర్ 10 శ్రీనివాస్ నగర్ కాలనీ, వజ్ర నిర్మాణ్ ప్రతీక్ ప్రాంతాలలో సుమారు 2 గంటల పాటు విద్యుత్ అంతరాయం ఉంటుందని, ప్రజలు సహకరించాలని పేర్కొన్నారు.

## తెలుగు చలన చిత్రరంగానికి దిక్సూచి అక్కినేని నాగేశ్వరరావు



మురళీమోహన్‌ను అక్కినేని పురస్కారంతో సత్కరిస్తున్న దామోదర్‌గుప్తా, దైవజ్ఞశర్మ

రవీంద్రభారతి, అక్టోబరు 31 ప్రభాతవార్త : చిత్తశుద్ధి, కార్యదక్షత, సమయపాలన, మంచికి మారుపేరుగా నిలిచిన కారణజన్ముడు అక్కినేని నాగేశ్వరరావు తెలుగు చలన చిత్రరంగానికి దిక్సూచి, ప్రతీఒక్కరికి మార్గనిర్దేశకుడుగా నిలిచారని తెలంగాణ రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కోలేటి దామోదర్‌గుప్తా అన్నారు. ఆయన సూచనలు, మార్గదర్శకంలో కొనసాగుతున్న మహోన్నత నటుడు, మాజీ పార్లమెంటు సభ్యుడు ఎం.మురళీమోహన్‌ను అక్కినేని నాగేశ్వరరావు శతజయంతిని పురస్కరించుకొని అక్కినేని ఎవర్‌గ్రీన్ పురస్కారంతో సత్కరించడం ఎంతో సబబుగా ఉందని రవీంద్రభారతి ప్రధాన మందిరంలో శృతిలయ ఆర్ట్స్ అకాడమీ, సీల్‌వెల్ కార్పొరేషన్ సంయుక్త ఆధ్వర్యంలో సీల్‌వెల్ సీఎండి బండారు సుబ్బారావు సూచనలు, శృతిలయ కార్యదర్శి, నవరసగాయని ఆమని నిర్వహణలో నటసమ్రాట్ పద్మవిభూషణ్ డా. అక్కినేని నాగేశ్వరరావు శతజయంతి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి పేర్కొన్నారు. ఎం.మురళీమోహన్ మాట్లాడుతూ నేడు సినిమాలకంటే బుల్లితెర జీవితంలో ప్రముఖపాత్ర పోషిస్తుందని, సినిమా చూడకుండా ఉండగలిగినా టీవి చూడకుండా ఉండలేని పరిస్థితి, సినిమాలు ఆడకున్నా సీరియల్స్ మాత్రం ధారావాహికంగా సాగుతూనే ఉన్నాయన్నారు.

## వేషాధారణలతో ఆకట్టుకున్న విద్యార్థులు



హైదరాబాద్, అక్టోబరు 31,ప్రభాతవార్త: అమెరికా, యూరప్ దేశాల్లో పెద్దఎత్తున నిర్వహించే హాలోవీన్ ఫెస్టివల్‌ను మంగళవారం బంజారాహిల్స్‌లోని రీజెన్సీ కాలేజీ విద్యార్థులు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు భయానక వేషాదరణ, ఫేస్ పెయింటింగ్స్‌తో అలరించారు. మొదటిసంవత్సరం చదువుతున్న విద్యార్థులు 12మంది టీంగా ఏర్పడిహాలోవీన్ థీమ్ గెటప్స్, ఫేస్ ఫెయింటింగ్స్, పంప్కిన్, హాలో వీన్ థీమ్ సెటప్, స్కేరియోస్ట్ అటైర్ కేటగిరీల్లో పలువురు పుడ్స్, వేషాదరణలో పాల్గొన్నారు. అలాగే చెట్లు, పిశాచాలు, మమ్మీ, జాంబీస్, గోస్ట్ గెటప్స్‌లో స్టూడెంట్స్ ఆలరించారు. హాలోవీన్ సెలబ్రేషన్‌కోసం హాంటెడ్ షెల్టర్‌ను ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో అలెక్స్, గన్ను లక్ష్మారెడ్డి, ప్రిన్సిపల్ రవమేష్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ ఉమాభాల తదితరులు పాల్గొన్నారు.

## అన్యాయాన్ని ప్రశ్నిస్తున్నందుకే టీంసాయిపై హత్యాయత్నం

**గంగపుత్ర చైతన్య సమితి అధ్యక్షులు శంకర్ గంగపుత్ర**

హైదరాబాద్, అక్టోబరు 31,ప్రభాతవార్త: మల్కాజ్‌గిరి నియోజకవర్గం బిజెపి యువమోర్చా జాతీయ కోశాధికారి సాయి ప్రసాద్ అలియాస్‌టీంసాయిని హత్య చేసేందుకు రెక్కీ నిర్వహించచిన వ్యక్తులను వారి వెనకున్న వ్యక్తులను గుర్తించి అరెస్ట్ చేయాలని తెలంగాణ గంగపుత్ర చైతన్యసమితి అధ్యక్షులు శంకర్ గంగపుత్ర డిమాండ్ చేశారు. ఈమేరకు మంగళవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్థానికంగా జరుగుతున్న అన్యాయాల్ని ప్రశ్నిస్తూ ప్రజలపక్షాన నిలుస్తున్న సాయిపై ఇలాంటి చర్యలకు పూనుకోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నారు. స్థానిక ఎమ్మెల్యేనే తనఅనుచరులతో కలిసి ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నాడని విమర్శించారు. ఈకార్యక్రమంలో ఆయనతోపాటు కైరంకొండ నర్సింగ్, మెట్టు ధన్‌రాజ్, సురేష్, ప్రవీణ్, రమేష్ పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించే వారికే ఈఎన్నికల్లో మద్దతు

**స్వచ్ఛ,ఆటో,టిప్పర్, రిక్షా కార్మికుల జేఏసీ**




హైదరాబాద్, అక్టోబరు 31, ప్రభాతవార్త: జిహెచ్ఎంసిలోని స్వచ్ఛఆటో, టిప్పర్, రిక్షా కార్మికులు ఎందుర్కొంటున్న సమస్యలను పరిష్కరించవారికే ఈఎన్నికల్లో మద్దతిస్తామని యూనియన్ జేఏసీ చైర్మన్ సూరన్న అన్నారు. ఈమేరకు మంగళవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఫౌండర్ చైర్మన్ వీరేష్‌తో కలిసి మాట్లాడుతూ 2015లో రాష్ట్రప్రభుత్వం ఆటో,టిప్పర్స్ కేటాయించడం జరిగిందన్నారు. దీంతో ప్రత్యక్షంగా పరోక్షంగా లక్షమంది కార్మికులు ఆధానపడి జీవనం సాగిస్తున్నారని అన్నారు. అయితే చెత్తసేకరించే కార్మికులు చాలా సమస్యలను ఎదుర్కొంటున్నారని కావున ప్రభుత్వం తమ డిమాండ్లు పరిష్కరించాలన్నారు. ముఖ్యంగా కార్మికులు అనారోగ్య బారినపడినప్పుడు హాస్పిటల్ ఖర్చులు ప్రభుత్వమే భరించాలన్నారు. ఈసమావేశంలో జేఏసీ నాయకులు రామాంజనేయులు, రంగనాయకులు, చిన్ననర్సింహ్మ, కిష్టప్ప, నాగేంద్ర, గోపి, మీసాల నర్సింహ్మ, బాలు, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## పాతబస్తీలో ఫ్రాడ్‌టు బిది ఓటర్ అవగాహన

చార్మినార్,అక్టోబరు 31 ప్రభాతవార్త : బహదూర్‌పుర నియోజకవర్గంలో మంగళవారం ఎలక్షన్ కమిషన్ తరుపున ఫ్రాడ్ టుబి ది ఓటర్ అవగాహన కార్యక్రమం జరిగింది. బహదూర్‌పుర నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి పులిపాటి రాజేష్ కుమార్,బిఎల్ఓఎస్‌లు,సూపర్‌వైజర్ కలిసి ఈసిఐ వారి కరపత్రాలను ఓటర్లకు అందజేశారు. ఏ ఇంటి ఓట్లు ఏ పోలింగ్ బూత్‌లలోకి వస్తాయో వారు వివరించారు. ఈ సందర్భంగా బహదూర్‌పుర నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి పులిపాటి రాజేష్ కుమార్ మాట్లాడుతూ ప్రజలు తప్పకుండ తమ ఓటును సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

### బీఎస్పీ చాంద్రాయణగుట్ట నియోజకవర్గ అభ్యర్థిగా మూల రామ్‌చరణ్‌దాస్

నాంపల్లి, అక్టోబరు 31 ప్రభాతవార్త : హైదరాబాద్ పాతనగరానికి చెందిన మూల రామ్‌చరణ్‌దాస్‌ను బిఎస్పీ చాంద్రాయణగుట్ట నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఆ పార్టీ రాష్ట్రాధ్యక్షుడు డా. ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ ప్రకటించారు. పార్టీ రెండవ జాబితాలో ప్రకటించిన 43మంది అభ్యర్థుల్లో రామ్‌చరణ్‌దాస్‌ను చాంద్రాయణగుట్ట నియోజకవర్గానికి ఎంపికచేసినట్లు ఖరారు చేశారు. బీఎస్పీలో అనునిత్యం పార్టీ అన్ని కార్యక్రమాల్లో ఎంతో చురుకుగా పాల్గొంటూ పార్టీ చేపట్టిన ధర్నాలు, రాస్తారోకో, తదితర ఎన్నో నిరసన, ఉద్యమ కార్యక్రమాల్లో పాల్గొంటూ పార్టీలో మంచిపేరును సంపాదించారు. రామ్‌చరణ్ చురుకుదనం, పనితనానికి ప్రోత్సాహకంగా ముందుగా పార్టీ చార్మినార్ అధ్యక్షుడుగా, అనతికాలంలోనే హైదరాబాద్ జిల్లా కోశాధికారిగా కూడా నియమితులవ్వడం విశేషం.


**IN THE COURT OF THE HON'BLE XI JUNIOR CIVIL JUDGE: CITY CIVIL COURTS: AT: SECUNDERABAD**
**O.S. No. 939 of 2023**

BETWEEN:-
**Smt. Saroj Agarwal & others** ....Plaintiffs
AND
**1. The Tahsildar,** Marredpally Mandal
**2. All Concerned** ...Defendants

To,
**All Concerned,**
Whereas the plaintiffs above named have instituted the above suit for declaration to declare them as legal heirs of the deceased **Sri Anil Agarwal Diwan.**
The person/s who are interested in the above matter hereby summoned to appear before the Hon'ble Court in person or by a pleader duly instructed and able to answer all the material questions **on 20-11-2023 at 10:30 am** to answer, support or object the claim of the plaintiffs.
Take notice that in default of your appearance the suit will be heard and determined in your absence.
-By the order of the Court-
**Sd/- M/s. PURUSHOTAMLAAL Advocates & Associates**
Office: #104, L.B.K. Nivas, H.No.3-4-758, Barkatpura, Hyderabad. **(M) 92463 49717**

**బహిరంగ ప్రకటన**

ఇందుమూలముగా యావన్మంది సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా **శ్రీ N. జనార్ధన్ రావు తండ్రి N. సత్యనారాయణ** మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, మల్కాజ్‌గిరి మండలం, డిఫెన్స్ కాలనీ వద్ద ఉన్న సర్వే నం.218/1లోని 350 చ.గజాలు లేదా 292.645 చ.మీటర్ల విస్తీర్ణం ప్లాట్ నం.687పై 1040 చ.అడుగుల ప్లింత్ ఏరియా విస్తీర్ణం ఇం.నం.36-111/1 ఆస్తి యొక్క సంపూర్ణ యజమానిగా దానిని మల్కాజ్‌గిరి, SRO కార్యాలయంలోని డాక్యుమెంట్ నం.2003 యొక్క 7384 తేదీ 6వ డిసెంబర్ 2003 ప్రకారం రిజిస్టర్డ్ సేల్ డీడ్ ద్వారా శ్రీ G. బెంజమిన్ పాల్ నుండి దానిని కొనుగోలు చేసినట్లు ప్రకటిస్తున్నారు. డి.నం. 1980 యొక్క 793 తేది 27.08.1980 ప్రకారం ఆ సేల్ డీడ్ ఉప్పల్ SRO కార్యాలయంలో రిజిస్టర్ అయిన సదరు పై ఆస్తి యొక్క లింక్ డాక్యుమెంట్ మిస్‌ప్లేస్ అయింది. ఎవరైనా వ్యక్తి/లు పై సదరు లింక్ డాక్యుమెంట్ దొరికినట్లయితే దానిని క్రింది సంతకందారునికి స్వాధీనపరచవలెను. ఎవరైనా వ్యక్తి లేదా వ్యక్తులు, బ్యాంక్‌లు, ఆర్థిక సంస్థలు లేదా ఏ ఇతర సంబంధించిన వారు ఆస్తిపై ఏ విధమైన హక్కు, టైటిల్, ఆసక్తి, క్లైమ్‌లు లేదా అభ్యంతరాలు ఎటువంటి స్వభావానికి లోపల మరియు పైన అయినా లేదా పైన పేర్కొన్న స్థిరాస్తిలో సంబంధించినవైనా లేదా దానిలో ఏ భాగానికి చెందినవైనా క్రింది సంతకందారును నిరూపించగల డాక్యుమెంటరీ నిరూపణలతో నోటీస్ ప్రచురింపబడిన తేదీ నుంచి ఒక వారం రోజులలోపుగా క్రింది సంతకందారునికి తెలియజేయవలెను.

**సం/- G.N.S.S. ప్రసాద్**
న్యాయవాది
ఫ్లాట్ నం.108, బ్లాక్ నం.1, అమృత్ అపార్ట్‌మెంట్స్, ఆఫీసర్స్ కాలనీ, A.S. రావు నగర్, ECIL పోస్ట్, హైదరాబాద్-62. **ఫోన్: 9949906263**
తేది: 01.11.2023
ప్రదేశం: హైదరాబాద్

**IN THE COURT OF THE HON'BLE III SENIOR CIVIL JUDGE, CITY CIVIL COURT AT SECUNDERABAD**
**O.S.No. 164 Of 2023**

Between
**Sri. D. Nalini and Another** ...Petitioners
And
**1. The Tehsildar M.R.O.**
**2. All Concerned** ...Respondents

To
**ALL CONCERNED**
This is to bring to the notice of the general public that the Petitioners **Sri. D. Nalini and others** have filed O.S No. 164 of 2023 on the file of Hon'ble III Senior Civil Judge, City Civil Court, Secunderabad against All Concerned for the grant of the Legal Heir Certificate of Late Mr. D. Satyanarayana in respect of the Suit Schedule Property Ground Floor house bearing No.12-5-149/6D, admeasuring 389.64 Square Meters (233 Square Yards) in survey No 179 situated at South Lallaguda (Bathakhamma Kunta) Secunderabad. If any member of the general public has any objection with respect to the grant of the said succession certificate, they are required to appear in person or through a duly appointed advocate before the Hon'ble III Senior Civil Judge, City Civil Court, Secunderabad **on 08.11.2023 at 10:30 AM** and place their objections, if any. In absence thereof, the Hon'ble court shall proceed to decide the matter based on the material available on record.
*//ISSUED UNDER ORDER OF THE COURT//*
**Sd/- HRISHIKESH GANU**
**Advocate**

**IN THE COURT OF THE HON'BLE I ADDITIONAL DISTRICT JUDGE-CUM-MSJ-CUM-ADDITIONAL FAMILY COURT, MEDCHAL-MALKAJGIRI DISTRICT AT MALKAJGIRI**
**O.S.NO. 1149 OF 2022**

Between:
**Enugu Radhamma** ...Plaintiff
And
**Bokka Yadi Reddy and Others** ...Defendants

To
**Defendant No.8: Sri E. Bhoopal Reddy,** S/o. Malla Reddy, Aged about 63 years, Occ: Business, R/o. H.No. 3-10, Nacharam, Uppal Mandal, Medchal-Malkajgiri District - 76.
**Defendant No.9: M/S. Srinidhi Homes (P) Ltd.,** Rep.by its Chairman P. Sreenivas Reddy, S/o. P. Venku Reddy, Aged about 68 years, Occ: Business, R/o. H.No. 9-131/8, HMT Nagar, Nacharam, Uppal Mandal, Medchal-Malkajgiri District - 76.
Whereas above said Plaintiff filed the suit against the Defendants for Partition and Separate Possession and Hon'ble Court ordered summons to the Defendant No.8 and 9. You being 8 and 9 Defendants in the said suit take summons and appear before the court either in person of through an Advocate on or before **13-11-2023 at 10-30 A.M.** and in default the matter will be decided in your absence by setting you ex-parte.
(By order of the Court)
**A.G. ARAVIND REDDY**
**Advocate**
4-119, Opp: HPS, Ramanthapur, Hyderabad-13. **Cell: 9866929006**
**COUNSEL FOR THE PLAINTIFF**

**PUBLIC NOTICE**

The General Public are hereby informed that my client **Batchu Satyanarayana S/o. Suryanarayana, Occu: Business, R/o. H.No.6-12-68, Street No.8, Brundhavan Colony, Habsiguda, Hyderabad, has lost his Original Registered Sale Deed Vide document No. 3555/1984, Dt.21-9-1984, in respect of open Plot No.81, in Sy.No. 747 and 750 admeasuring 200 Sq.yards, situated at Korremula Village, Ghatkesar Mandal, Medchal-Malkajgiri District,** while he was shifting the house in spite of his best efforts he was unable to traced the same, if any person or persons are found the same to handover to the under signed, more so if any person proceed with any sale transaction behind back of my client the same may be at his/their own risk, for which my client shall not responsible and the said transaction became null and void not binding on my client.
**L. SATYANARAYANA**
**Advocate**
R/o. H.No.3-143, Balajinagar, Ghatkesar Village and Mandal Medchal-Malkajgiri District.
**Cell: 9848053162**

**IN THE COURT OF THE HON'BLE XI JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT AT : SECUNDERABAD.**
**O.S.NO: 890 OF 2023**

BETWEEN:
**1). Gorthi Annapurna,** W/o. Late Gorthi Sankara Bhan
**2. Gorthi Satyanarayana,** S/o. Late Gorthi Sankara Bhan
**3. Gorthi Ravi Prakash,** S/o. Late Gorthi Sankara Bhan
**4. Gorthi Surya Prasad,** S/o. Late Gorthi Sankara Bhan
**5. Smt. Sobha M Eranki,** W/o. Muthy Ernki
All are R/o.H.No.12-13-37/502/164, St.No.5, Tarnaka, Secunderabad **...PLAINTIFFS**
AND
**The Thaisildar,** Maredpally Mandal, Secunderabad.
**...DEFENDANT**

To,
All concerned
Whereas the above named plaintiffs filed the above suit to declare them as legal heirs of **Late Gorthi Sankara Bhan,** and the suit is posted to **7.11.2023** for your appearance at 10.30 A.M. for objections/claims, if no objections are received on the said date, the matter will be decided on merits.
(BY ORDER OF COURT)
**P. BALA KISHORE**
**Advocate,**
Sai Sadan Apts, St.No.11, Himayath Nagar, Hyderabad.

## గొర్రెల పంపిణీతో ఆర్థిక పరిపుష్టి : ఎమ్మెల్యే


సుధీర్ రెడ్డికి గొర్రెపిల్ల అందజేస్తున్న నాయకులు

**ఎల్.బి.నగర్, అక్టోబర్ 31 ప్రభాతవార్త:** దేశంలో ఎక్కడా లేనివిధంగా కురుమలకు గొర్రెలు పంపిణీ చేసి వారి ఆర్థిక పరిపుష్టికి తెలంగాణ ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి పేర్కొన్నారు. ఎల్.బి.నగర్ నియోజకవర్గ కురుమ సంఘ ఆత్మీయ సమావేశం నాగోల్ ఎగ్గే మల్లేశం ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ కురుమ సంఘ భవనం కోసం సిఎం కేసీఆర్ కోకాపేటలో స్థలం కేటాయించారని తెలిపారు. గొర్రెల పంపిణీ పథకం తరహాలో దేశంలో ఏ రాష్ట్రంలో పథకాలు ప్రవేశపెట్టలేదన్నారు. మాంసం ఉత్పత్తులకు భారీ డిమాండ్ ఉన్న ప్రస్తుత పరిస్థితుల్లో తెలంగాణ ఎగుమతి చేసే స్థాయికి ఎదుగుతుందన్నారు. కెసిఆర్ రైతుబిడ్డ కావడంతో బడుగు బలహీన వర్గాలను అభివృద్ధి చేసే విధంగా పథకాల రూపకల్పన చేస్తున్నారన్నారు. రైతులకు నాణ్యమైన ఉచిత విద్యుత్, రైతు బంధు, రైతు భీమా, వ్యవసాయ పనిముట్లు అందజేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు ఎగ్గే మల్లేశం, దయనంద్ గుప్తా, పలువురు కురుమ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రజల ఆశయాలకు అనుగుణంగా అభివృద్ధి చేస్తా.. ఎమ్మెల్యే మంచిరెడ్డి


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి తదితరులు

**హైదరాబాద్, అక్టోబరు 31 ప్రభాతవార్త:** తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలో డిసిసిబి వైస్ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య ఆధ్వర్యంలో ఆశీర్వాద సభ ఏర్పాటు చేశారు. ఈ సభకు ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి హాజరై మాట్లాడుతూ ఎవరెన్ని జిమ్మిక్కులు చేసినా కేసీఆర్ హ్యాట్రిక్ కొట్టడం తథ్యమన్నారు. తెలంగాణ రాకముందు, వచ్చిన తర్వాత మారిన పరిస్థితులు, జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరించాలని కార్యకర్తలకు సూచించారు. దేశంలో రైతులకు భీమా ఇచ్చిన ఏకైక సీఎం కేసీఆర్ అని అన్నారు. బీఆర్ఎస్ మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లి బిఆర్ఎస్‌కు ఓటు వేయించాలని సూచించారు. వచ్చే ఎన్నికల్లోనూ ఇబ్రహీంపట్నంపై బీఆర్ఎస్ జెండా ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ రామావత్ కళ్యాణ్‌నాయక్, మున్సిపాలిటీ అధ్యక్షురాలు అశ్విని, కౌన్సిలర్లు గుండా భాగ్యమ్మ ధనరాజ్, పుల్ల గుర్రం కీర్తన విజయానందరెడ్డి, నాయకులు కొత్తకుర్మా కార్తీక్, కొంతం యాదిరెడ్డి, చెవుల దశరథం, మేతరి శంకర్, కలకొండ రవీందర్, పవన్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి దశ కీలకమైంది : ప్రొఫెసర్ ముత్యంరెడ్డి


విద్యార్థులు ప్రదర్శించిన అంశాలను తిలకిస్తున్న దృశ్యం

**మలక్‌పేట, అక్టోబరు 31 ప్రభాతవార్త:** విద్యార్థిదశ ఎంతో కీలకమైందని, విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ప్రొఫెసర్లు ముత్యం రెడ్డి, సత్యనారాయణలు పేర్కొన్నారు. దిల్‌సుక్‌నగర్ అనిబిసెంట్ మహిళా డిగ్రీ కళాశాలలో జరిగిన కామర్స్, మేనేజ్ మెంట్ దినోత్సవానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై కళాశాల సెక్రటరీ డాక్టర్ శ్యాంసుందర్‌రెడ్డితో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి విద్యార్థులు ప్రదర్శించిన పలు అంశాలను తిలకించి విద్యార్థులను అభినందినంచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ, అకుంఠిత దీక్షతో తమ లక్ష్యాలను సాధించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ దయాకర్‌రెడ్డి, ప్రిన్సిపల్ సురేఖారెడ్డి, అధ్యాపకులు దేవకి, లావణ్య, భాస్కరలక్ష్మి, అసిఫా తదితరులు పాల్గొన్నారు. అనంతరం ప్రదర్శనలో విజేతలకు బహుమతులను అందజేసారు.

## ఎపి ఫుడ్స్ గుడిసెవాసులకు డబల్ బెడ్ రూంలు ఇప్పిచ్చేందుకు కృషి : శాంతిశేఖర్


రొట్టెలు చేస్తూ ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్

**నాచారం, అక్టోబర్ 31 ప్రభాతవార్త:** ఎన్నో ఏళ్లుగా నివాసముంటున్న ఏపి ఫుడ్స్ గుడిసెవాల కోసం డబల్ బెడ్‌రూం ఇండ్లు ఇప్పిచ్చేందుకు ప్రభుత్వం ద్వార కృషి చేస్తామని కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్ పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఏపీ ఫుడ్స్ గుడిసెల ప్రాంతంలో ఇంటింటికి ప్రచారం నిర్వహించి కారు గుర్తుకు ఓటు వేసి బిఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. అభ్యర్థి గెలిచిన తరువాత అర్హులైన వారికి డబల్ బెడ్‌రూం ఇండ్లను ఇచ్చేందుకు కృషి చేస్తామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజలు కాంగ్రెస్ వైపు చూస్తున్నారు : రాధిక


సమావేశంలో మాట్లాడుతున్న నాయకురాలు రాధిక తదితరులు

**మలక్‌పేట, అక్టోబరు 31 ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రజలు కాంగ్రెస్ వైపు చూస్తున్నారని కాంగ్రెస్ పార్టీ నాయకురాలు రాధిక పేర్కొన్నారు. బిఆర్ఎస్ పార్టీకి రాజీనామాచేసి టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన అనంతరం ఓల్డ్ మలక్‌పేటలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు నచ్చి పార్టీలో చేరామన్నారు. యువకుడు, విద్యావంతుడైన షేక్ అక్బర్ విజయం కోసం చేసి మలక్‌పేటలో కాంగ్రెస్ పార్టీ విజయానికి పాటుపడతామన్నారు. ఈ కార్యక్రమంలో సకీనా, వినోద, భాగ్య, సర్వేశ్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లెలగూడ చందన చెరువుపై మంత్రి సబితారెడ్డి మార్నింగ్ వాక్ ప్రచారం


మార్నింగ్ వాకర్స్‌ను పలకరిస్తున్న సబితా ఇంద్రారెడ్డి

**సరూర్‌నగర్, అక్టోబర్ 31 ప్రభాతవార్త:** మీర్‌పేట్ కార్పొరేషన్ ప్రజలకు చక్కని ఆరోగ్యం, ఆహ్లాదంఅందించే ఉద్దేశ్యంతోనే జిల్లెలగూడ చందన చెరువును సుందరీకరించి అభివృద్ధి చేశామనీ.. నేడు వేల మంది దానిని ఉపయోగించుకోవడం చాలా సంతృప్తినిస్తున్నదని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. మంగళవారం తెల్లవారు జామున ఆమె చందన చెరువు కట్టపై మార్నింగ్ వాక్ చేసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ఆరోగ్యంకోసం మార్నింగ్‌వాక్, జాగింగ్ చేస్తున్న సీనియర్ సిటిజన్లు, మహిళలతోపాటు కసరత్తులు చేస్తున్న యువతీ యువకులు, చిన్నారులను ఆప్యాయంగా పలకరించి వారితో సంతోషాన్ని పంచుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఒక గొప్ప విజన్‌తో చెరువును అభివృద్ధి చేశాననీ నేడు అది వేల మందికి ఉపయోగపడుతుండ వల్ల తాను అనుకున్న లక్ష్యం నెరవేరిందని అన్నారు. అయితే తమ ఆకాంక్షలకు అనుగుణంగా పని చేస్తున్న సబితారెడ్డికి అక్కడి వారంతా మద్దతు పలికారు. ఈ కార్యక్రమంలో మీర్‌పేట్ డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డి, అర్కల భూపాల్‌రెడ్డి, దీప్‌లాల్ చౌహాన్, బైగళ్ళ బాలమణి,సిద్దాల లావణ్య బీరప్ప, ఇంద్రావత్ రవినాయక్, మమత, పల్లె జంగయ్యగౌడ్, పి.జోజి, అర్కల కామేష్‌రెడ్డి, సుర్వి లత శేఖర్‌గౌడ్, లంకాల రమేష్‌రెడ్డి, సిరూర్ బాలరాజ్, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**నియోజకవర్గానికి పెద్ద దిక్కు సబితమ్మే : ఎమ్మెల్సీ యెగ్గే మల్లేశం**
మీర్‌పేట్ కార్పొరేషన్, జిల్లెలగూడ మల్‌రెడ్డి రంగారెడ్డి కాలనీ (బీరప్పగడ్డ)లో కురుమల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సబితాఇంద్రారెడ్డితోపాటు నియోజకవర్గ బిఆర్ఎస్ ఇంఛార్జి, ఎమ్మెల్సీ యెగ్గే మల్లేషం హాజరయ్యారు. ఈ సందర్భంగా మల్లేషం మాట్లాడుతూ మహేశ్వరంనియోజకవర్గంలో సబితారెడ్డివల్లే పురోగతి సాధించిందని అన్నారు. ఒక తల్లిలాగా పెద్ద దిక్కులాగా ఉన్న ఆమెను గెలిపించి అభివృద్ధి, సంక్షేమాలను కొనసాగించేలా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో క్యామ మల్లేష్, సిద్దాల బాలప్ప,సిద్దాల బీరప్ప, సిద్దాల అంజయ్య, సిద్దాల లావణ్య, సిద్దాల పద్మ, సిద్దాల భరత్, పెద్ద సంఖ్యలో కురుమ కులస్తులతో పాటు కార్పొరేషన్‌కు చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## ప్రచారం నిర్వహిస్తున్న మైనంపల్లి దంపతులు


ఎన్నికల ప్రచారంలో నిర్వహిస్తున్న మైనంపల్లి హన్మంతరావు, సతీమణి వాణి

**హైదరాబాద్, అక్టోబరు 31 ప్రభాతవార్త:** ఈస్ట్‌ఆనంద్‌బాగ్ డివిజన్ వసంతపురి కాలనీలో ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు సతీమణి వాణి దంపతులు సోమవారం ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. కాలనీ మహిళలు వారికి హారతులతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో 6 పథకాలను వివరిస్తూ చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ప్రేమ్‌కుమార్, నాయకులు ఉమేష్‌సింగ్, బికె శ్రీనివాస్, వెంకటేష్‌యాదవ్, జీఎన్‌వి సతీష్ కుమార్, సత్యమూర్తి, బ్రహ్మయ్య, బాబు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పనిచేసే ప్రభుత్వానికే పట్టం : సుందర్‌రెడ్డి

**సైదాబాద్, అక్టోబరు 31 ప్రభాతవార్త:** తెలంగాణాలో మరోసారి బిఆర్ఎస్ ఓట్ల ప్రభంజనం సృష్టిస్తూ అధికారంలోకి రావడం ఖాయమని యాకుత్‌పుర నియోజకవర్గం ఇంఛార్జి సామ సుందర్‌రెడ్డి అన్నారు. మహిళా సంఘాలతో సమావేశమైన అనంతరం ఆయన మాట్లాడుతూ సంక్షేమ, అభివృద్ధి రంగాల్లో తెలంగాణా దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. ప్రతి పక్షాలు అధికారంలో ఉన ప్పుడు కేవలం మాటలకే పరిమితమైతే బిఆర్ఎస్ ప్రభుత్వం అన్ని పనులు చేసి చూపించిందన్నారు. పనిచేసే ప్రభుత్వాన్ని ప్రజలు వదులుకోరని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మకు కాంగ్రెస్ నాయకుల నివాళులు

**హైదరాబాద్,అక్టోబర్ 31 ప్రభాతవార్త:** మల్కాజిగిరి చౌరస్తాలో ఇందిరాగాంధీ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ నాయకులు కార్పొరేటర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ప్రేమ్‌కుమార్, బి బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, బికేశ్రీనివాస్, జీఎన్‌వి సతీష్‌కుమార్, పిట్టల శ్రీనివాస్, జీడి సంపత్‌గౌడ్, ఉమేష్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## పనుల్లో నాణ్యత పాటించాలి: కొత్తకాపు అరుణ

**సైదాబాద్, అక్టోబరు 31 ప్రభాతవార్త:** అభివృద్ధి పనుల్లో నాణ్యతను పాటించాలని సైదాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొత్తకాపు అరుణ రవీందర్‌రెడ్డి అన్నారు. పూసలబస్తీలో జరుగుతున్న త్రాగునీటి పైపు లైన్ పనులను పరిశీలించిన అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్‌లో కనీస సదుపాయాల కల్పనకు అధిక ప్రాధాన్యతను ఇస్తూ అభివృద్ధి పనులు చేపడుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానికులు పాల్గొన్నారు.

## కార్మికుల సమస్యలపై ఏఐటీయూసీ పోరాటం

**హయత్‌నగర్, అక్టోబరు 31 ప్రభాతవార్త:** కార్మికుల హక్కుల కోసం, ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలపై ఏఐటీయూసీ పోరాటం చేస్తోందని ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు అజ్మీర్ హరిసింగ్ నాయక్, నాయకులు సభ్యులు సామిడి శేఖర్‌రెడ్డి అన్నారు. ఏఐటీయూసీ 104వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని హయత్‌నగర్, అబ్దుల్లాపూర్‌మెట్‌లో ఏఐటీయూసీ జెండాలను ఎగురవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలను అమలు చేస్తున్నాయని విమర్శించారు. ఏఐటీయూసీ కార్మికులకు అండగా ఉంటూ వారి సమస్యల పరిష్కారంకోసం నిరంతరం పోరాటం చేస్తోందన్నారు. కార్యక్రమంలో సక్రునాయక్, వేణు గోపాలచారి, గణేష్‌నాయక్, నారాయణ, ఖాసీం పాల్గొన్నారు.

## క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయి

**ఎల్.బి.నగర్, అక్టోబర్ 31 ప్రభాతవార్త:** క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని ఐ వి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు, రాష్ట్ర పర్యటకశాఖ అభివృద్ధి మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా పేర్కొన్నారు. నాగోల్లో ఆర్3 మేనేజ్ మెంట్ ఆధ్వర్యంలో జరిగిన ఓపెన్ బ్యాట్మింటన్ టోర్నమెంట్ మెన్, ఉమెన్ డబుల్స్ విజేతలకు ఉప్పల బహుమతులను ప్రధానం చేశారు. క్రీడాకారులుగా సాధించిన ప్రతివిజయం ఇతరులకు ఆదర్శంకావాలని, వారిని ప్రోత్సాహించాల్సిన భాధ్యత ప్రతి ఒక్కరూ తీసుకోవాలని సూచించారు.

## ఉప్పల్‌లో బిఆర్ఎస్ నేతల విస్తృత ప్రచారం

**ఉప్పల్, అక్టోబరు 31 ప్రభాతవార్త :** ఉప్పల్‌లో బిఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డికి మద్దతుగా పలువురు పార్టీ నేతలు ప్రచారం నిర్వహించారు. ఉప్పల్ డివిజన్ సీనియర్ నేత పిల్లి నాగరాజు ఆధ్వర్యంలో పలువురు పార్టీ నేతలు బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డికి మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించడం ఖాయమన్నారు. బిఆర్ఎస్‌పార్టీతోనే అభివృద్ధి సాధ్యమన్నారు. పేదల కోసం పాటుపడే వారికి తగు గుర్తింపు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు బిఆర్ఎస్ నేతలు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ గెలుపుకు కృషి చేయాలి


ఆత్మీయ సమ్మేళనంలో మహిళలతో మాట్లాడుతున్న మర్రి రాజశేఖర్‌రెడ్డి

**నేరెడ్‌మెట్ అక్టోబర్31 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి పరచాలంటే కేసీఆర్‌తోనే అది సాధ్యమవుతుందని మల్కాజిగిరి బి.ఆర్.ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం వినాయక్ నగర్ డివిజన్ పరిధిలోని నాగలక్ష్మి ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన ఆత్మీ సమ్మేళనంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ మహిళాభివృద్ధి, వారి సంక్షేమ కొరకు బిఆర్ఎస్ చేపట్టిన సంక్షేమ పథకాలను కేసీఆర్ నాయకత్వంలో ప్రతి ఒక్కరికి చేరేలా చేస్తామన్నారు. నవంబర్‌లో జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి తనకు భారీ మెజార్టీ అందించాలని కోరారు. కార్యక్రమంలో పలువురు బి.ఆర్.ఎస్ నాయకులు బద్ద పరుశరామ్‌రెడ్డి, మహిళలు పాల్గొన్నారు.

**ఇంటింటికి ప్రచారం..** నేరెడ్‌మెట్ డివిజన్ కార్పొరేటర్ కొత్తపల్లి మీనా ఉపేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో పలుకాలనీల్లో ఎంబీసి చైర్మన్ నందికంటి శ్రీధర్‌తో కలసి ఇంటింటికి ప్రచారం నిర్వహించి కారుగుర్తుకు ఓటేసి రాజశేఖర్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు కొత్తపల్లి ఉపేందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాస్‌రావు, శివ, రాజేష్, రవీందర్,మల్లేష్, శోభ, పరిమళ, ప్రమీల, రమాదేవి, నవీనత, రుబినా, రేణుక తదితరులు పాల్గొన్నారు.

## మెకానిక్‌ల సంక్షేమానికి అండ : బిఎల్ఆర్


బండారి లక్ష్మారెడ్డికి సంపూర్ణ మద్దతు తెలుపుతున్న మెకానిక్‌ల సంఘం

**కుషాయిగూడ, అక్టోబర్ 30 ప్రభాతవార్త :** మెకానిక్‌ల సంక్షేమం కోసం తమ అండగా నిలిచి కృషి చేస్తామని ఉప్పల్ నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. హెచ్‌ఎంఆర్ టూ వీలర్స్ మెకానిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మెకానిక్ అసోసియేషన్ లక్ష్మారెడ్డి విజయానికి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు, గుమ్మడి జంపాలరెడ్డి, అసోసియేషన్ అధ్యక్షులు అశోక్‌కుమార్, ఈసీఐఎల్ సర్కిల్ అధ్యక్షులు మహేందర్‌చారి, సిహెచ్ మహేష్, ప్రతాప్‌చారి, కార్పొరేటర్ జేరిపోతుల ప్రబుదాస్, మాజీ కార్పొరేటర్లు గొల్లూరి అంజయ్య గుండారపు శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## యాప్రాల్ జంక్షన్ వద్ద ప్రమాదాలు జరగకుండా ట్రాఫిక్ సిగ్నల్ ఏర్పాటు

**నేరెడ్‌మెట్, అక్టోబర్ 31 ప్రభాతవార్త:** మల్కాజిగిరి ట్రాఫిక్ పోలిస్‌స్టేషన్ పరిధిలోని యాప్రాల్ జంక్షన్‌వద్ద నూతనంగా ట్రాఫిక్ సిగ్నల్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని సీఐ శివశంకర్ పేర్కొన్నారు. రాచకొండ ట్రాఫిక్ జోన్-1 డీసిపి అభిషేక్‌మహంతి చొరవతో సిగ్నల్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ జంక్షన్‌లో ట్రాఫిక్ ఎక్కువగాఉండడంతో సమస్యను నివారించేదృష్ట్యా ట్రాఫిక్ సిగ్నల్ కోసం ప్రతిపాదన పంపించి ఏర్పాటు చేసామన్నారు. ఈ జంక్షన్ వద్ద ఆటోలు, బస్సులు, వాహనాలు నిలపకుండా నోపార్కింగ్ బోర్డు సైతం ఏర్పా టు చేయడం జరిగిందన్నారు. గత కొన్ని రోజులుగా ట్రాఫిక్ డీసిపి ఆదేశాల మేరకు ట్రాఫిక్ డివిజన్ ఏసిపి శ్రీనివాస్ మార్గ నిర్దేశంతో చౌరస్తాల వద్ద రోడ్డును వెడల్పు చేయడం, నో పార్కింగ్ బోర్డులు, ఫ్రీ లెఫ్ట్‌లు ఏర్పాటు చేయడంలో మున్సిపల్ ఈఈ లక్ష్మణ్, ఏఇ సృజనల సహాయం అందించడం జరిగిందన్నారు. డీసిపి కార్యాలయం నుండి ట్రాఫిక్ సిగ్నల్స్ పనివిధానాన్ని ప్రతి నిత్యం పరిశీలిస్తున్నారని తెలిపారు. రాచకొండ పోలిస్ కమీషనరేట్ పరిధిలో ప్రజలు, పౌరులు సైతం ట్రాఫిక్ సిగ్నల్స్, రోడ్డు భద్రత నియమాల ను పాటించడంతో సహకరించాలని కోరారు.

## తనను అసెంబ్లీకి పంపితే ప్రతి పేద కుటుంబాన్ని ఆదుకుంటా: కెఎంఆర్


తన సాయం పొందిన కుటుంబాన్ని పరిచయం చేస్తున్న కొత్త మనోహర్‌రెడ్డి

**సరూర్‌నగర్, అక్టోబర్ 31 ప్రభాతవార్త:** మహేశ్వరం నియోజకవర్గం నుండి తనను గెలిపించి అసెంబ్లీకి పంపితే ప్రతి పేద కుటుంబానికి న్యాయం చేసి వారిఅభివృద్ధికి పాటుపడుతానని స్వతంత్ర అభ్యర్థి కొత్త మనోహర్‌రెడ్డి స్పష్టం చేశారు. స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆయన మీర్‌పేట్ కార్పొరేషన్‌లోని జిల్లెలగూడ నుండి ఆర్‌సిఐ రోడ్డులోని ఎస్‌వైఆర్ కన్వెన్షన్ వరకు వందలాది మందితో భారీ ర్యాలీ నిర్వహించి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ కెఎంఆర్ ట్రస్ట్ ద్వారా వేల మందికి సాయం చేసిన పేరు ఉందనీ ఇళ్లులేని పేదలకు 60గజాల స్థలం, పేదల పెళ్ళిళ్ళకు తాళిబొట్టు, సామాగ్రి, వస్త్రాలు అందజేశానని వివరించారు. నిరుద్యోగ యువతకు జాబ్‌మేళాలు, ప్రజలకు ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించానని గుర్తు చేశారు. తనను గెలిపిస్తే సేవా కార్యక్రమాలను విస్తృతపరుస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో గుల్ల సంతోష్, తిరుపతయ్య, బిక్షపతి, అరుణ, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ సభ్యుడిగా వస్తున్నాను ఆదరించండి: మధుయాష్కీగౌడ్


మధు యాష్కి గౌడును సన్మానిస్తున్న కాలనీవాసులు

**ఎల్.బి.నగర్, అక్టోబర్ 31 ప్రభాతవార్త:** మీ కుటుంబ సభ్యుడిగా మీ సమస్యలు పరిష్కరించేందుకు వచ్చానని ఎల్బీనగర్ ప్రజలు నన్ను ఆదరించి ఎన్నికలలో ఆశీర్వదించాలని ఎల్బీనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మధు యాష్కీగౌడ్ విజ్ఞప్తి చేశారు. నాగోల్‌డివిజన్ రాక్‌టౌన్ కాలనీలో మంగళవారం మార్నింగ్ వాక్ లో కాలనీవాసులతో మధు యాష్కీ గౌడ్ స్థానిక సమస్యలపై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేను వచ్చి మిమ్మల్ని మోసపూరిత హామీలతో మభ్యపెట్టనని, మీ కాలనీవాసులకు ఏం కావాలో చెబితే మేనిఫెస్టోలో పెడతామన్నారు. నాకు అబద్ధం మాట్లాడడం రాదని, మాట్లాడాల్సిన అవసరం లేదని, అవకాశం ఇస్తే పుట్టిన గడ్డ రుణం తీర్చుకుంటానని భావోద్వేగానికి లోనయ్యారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ధర్పల్లి రాజశేఖర్‌రెడ్డి, లింగాల కిషోర్, జైపాల్‌రెడ్డి, జయప్రకాష్‌రెడ్డి పాల్గొన్నారు.

## కారు పార్టీతో బేజారు.. కాంగ్రెస్ పార్టీతో హుషారు.. కొనసాగుతున్న చేరికలు


పార్టీలో చేరిన వారితో మల్‌రెడ్డి రంగారెడ్డి

**హయత్‌నగర్, పెద్దఅంబర్‌పేట, తుర్కయాంజాల్, అక్టోబరు 31 ప్రభాతవార్త:** ఇబ్రహీంపట్నం నియోజకవర్గం పరిధిలోని పలు గ్రామాల బిఆర్ఎస్ పార్టీ నాయకులు మంగళవారం ఉదయం నుండి మధ్యాహ్నంవరకు ఇబ్రహీంపట్నం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డి క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. పార్టీలో చేరిన వారిలో అబ్దుల్లాపూర్‌మెట్ మండలం బిఆర్ఎస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు మహమ్మద్ నసీరుద్దీన్ బృందం, బాటసింగారం మాజీ ఉపసర్పంచ్ బిఆర్ఎస్ మైనార్టీ నాయకుడు సాలంఖాన్, పసుమాముల గ్రామం నుండి బిజెపి నాయకులు, మంచాల మండలం చాంద్‌ఖాన్‌గూడ బిఆర్ఎస్ నాయకులు, ఆదిభట్ల మున్సిపాలిటీ కొంగరకలాన్ గ్రామ యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా మల్‌రెడ్డి రంగారెడ్డి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. అదే విధంగా అబ్దుల్లాపూర్‌మెట్, పెద్ద అంబర్‌పేట పరిసర ప్రాంతాల ఆర్.ఎం.పి వైద్యులు మల్‌రెడ్డికి సంఘీభావం తెలిపారు. అనంతరం కాలనీ సంక్షేమ సంఘం నాయకులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, పలువురు ప్రజాప్రతినిధులు రంగారెడ్డిని కలిసి వారి మద్దతు తెలిపారు.

**మంగమ్మ శివకుమార్ ఆధ్వర్యంలో...** మల్‌రెడ్డి రంగారెడ్డికి మద్దతుగా తుర్కయంజాల్‌మున్సిపాలిటీ కాంగ్రెస్ అధ్యక్షురాలు కొత్తకుర్మ మంగమ్మశివకుమార్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలతో కలిసి 11వ వార్డులో గడప గడపకు కాంగ్రెస్ అనే నినాదంతో ప్రజలను కలిసి కాంగ్రెస్ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలను వివరించి హస్తం గుర్తుకు ఓటు వేసి మల్‌రెడ్డిని గెలిపించాలని కోరారు.

## అభివృద్ధికి పట్టం కట్టండి: కమలా సుధీర్‌రెడ్డి


మహిళకు బొట్టు పెడుతున్న కమలా సుధీర్‌రెడ్డి

**సైదాబాద్, అక్టోబరు 31 ప్రభాతవార్త:** కారు గుర్తుకు ఓటు వేసి దేవిరెడ్డి సుధీర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని జయచంద్రారెడ్డి ఛారిటబుల్ ట్రస్టు చైర్ పర్సన్, సుధీర్‌రెడ్డి సతీమణి కమలా సుధీర్‌రెడ్డి ఓటర్లను కోరారు. లింగోజి గూడ డివిజన్ మాజీ కార్పొరేటర్ ముద్రబోయిన శ్రీనివాసరావు ఆధ్వర్యంలో డివిజన్‌లోని పలు బస్తీలు, కాలనీలలో ఇంటింటికి తిరుగుతూ ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోట్లాది రూపాయలతో ఎల్‌బినగర్ నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని, అండర్‌పాస్‌లు, ఫ్లైఓవర్లతో ఎల్‌బినగర్ చౌరస్తా, సాగర్ రింగు రోడ్డు రూపు రేఖలు మారిపోయాయన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి మరోసారి అభివృద్ధికి పట్టం కట్టాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

## ప్రజల సంక్షేమానికి కృషి : ఎమ్మెల్యే బలాల


ఎమ్మెల్యే బలాలను గజమాలతో సన్మానిస్తున్న జయస్వామి తదితరులు

**మలక్‌పేట, అక్టోబరు 31 ప్రభాతవార్త:** ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి వారి సంక్షేమానికి కృషి చేస్తామని మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బలాల పేర్కొన్నారు. అస్మాన్‌ఘడ్‌లో ప్రముఖ సంఘ సేవకుడు, డాక్టర్ జయస్వామి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ఎమ్మెల్యే విచ్చేయగా ఆయనకు పుష్ప గుచ్ఛాలను అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 14 సంవత్సరాలుగా ప్రజలకు సేవలందిస్తూ, నియోజకవర్గాన్ని అభివృద్ధి పరుస్తున్నామని తెలిపారు. అనంతరం జయస్వామి మాట్లాడుతూ ప్రజలకు అవసరాలకు అనుగుణంగా ఎమ్మెల్యే బలాల కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు చౌకి రవికుమార్, సైపుద్దీన్ షఫీ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరాగాంధీకి కాంగ్రెస్ నేతల నివాళి

**హైదరాబాద్, అక్టోబర్ 31 ప్రభాతవార్త:** దేశం కోసం ప్రాణాలు అర్పించిన మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జీవితం అందరికీ ఆదర్శమని ఎల్బీనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి మధు యాష్కీగౌడ్ పేర్కొన్నారు. మహిళా ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతి కొత్తపేట డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లింగాల కిషోర్‌గౌడ్ అద్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి కాంగ్రెస్ రాష్ట్ర ప్రచార కమిటీ చైర్మన్, మధు యాష్కీగౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బద్దుల వెంకటేష్‌యాదవ్, వజీర్ ప్రకాష్‌గౌడ్, శశిధర్‌రెడ్డి, కవిత, భాను, రాణి, స్వప్న, భాగ్య, సామలేటి సాయిరాం, షేక్ అబ్దుల్ కరీం, లింగాల బాషాగౌడ్, వహీద్, ప్రవీణ్, యూసుఫ్, సురేష్ పాల్గొన్నారు.

## జల్‌పల్లి మున్సిపాలిటీలో బిఆర్ఎస్ ఎన్నికల ప్రచార కార్యాలయం ప్రారంభం

**సరూర్‌నగర్, అక్టోబర్ 31 ప్రభాతవార్త:** మహేశ్వరం నియోజకవర్గంలోని జల్‌పల్లిలో బిఆర్ఎస్ ఎన్నికల ప్రచార కార్యాలయాన్ని మంత్రి, నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి సబితా ఇంద్రారెడ్డి ప్రారంభించారు. స్థానిక బిఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో స్థానికంగా జరిగిన భారీ ర్యాలీ అనంతరం ఆమె తన తనయులైన యువ నాయకులు కార్తీక్‌రెడ్డి, కౌశిక్‌రెడ్డిలతో కలిసి పార్టీ కార్యాలయాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఇక్బాల్ బిన్ ఖలీఫా, యూసుఫ్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.


కర్మన్‌ఘాట్ ధ్యానాంజనేయ స్వామి దేవాలయాన్ని నర్సాపూర్ బిఆర్ఎస్ అభ్యర్థి సునీత లక్ష్మారెడ్డి మంగళవారం సందర్శించి స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ పాలక మండలి చైర్మన్ నల్ల రఘుమారెడ్డి సునిత దంపతులు, ధర్మకర్తలు, సిబ్బంది పాల్గొన్నారు. (ప్రభాతవార్త, సైదాబాద్)